
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 11, నవంబర్ 2025 16 పేజీలు





## ధాన్యం కొనుగోలులో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి

పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలగకుండా చూడాలి

ధాన్యం, పత్తి కొనుగోలు చేయగానే రైతులకు వెంటనే పైకం చెల్లించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

2లో...

# దునియా మెచ్చిన.. పోచంపల్లి

### భూదానోద్యమానికి నాంది పలికిన నేల





భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:
భారతదేశానికి గర్వకారణమైన ఈ పుణ్యభూమి, ఒకే నేల మీద చరిత్ర, సాంప్రదాయం, ఆవిష్కరణ, చేనేత కళ, పర్యాటకం, సినిమా కలగలసిన చైతన్యమయ ప్రదేశం.

**భూదానోద్యమం పుట్టినిల్లు...**

1951 ఏప్రిల్ 18న, గాంధేయవాది వినోబా భావే ప్రేరణతో, నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామంలో మొదటి భూదానోద్యమం మొదలైంది. భూస్వామి వేదిరే రామచంద్రారెడ్డి తన 100 ఎకరాల భూమిని భూమిలేని పేదలకు దానం చేయగా, తర్వాత అదనంగా 800 ఎకరాలు కూడా అందజేశారు. ఈ సంఘటనతో

పట్టు వస్త్రాల నిలయం కోనసీమను తలపించే సుందర గ్రామం

2 లో..




2వ పేజీలో..

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త నవంబర్ 10.
రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాల ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత


# అస్తమించిన.. అందెశ్రీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాతో విడదీయరాని బంధం

- ప్రజా జీవితాన్ని ప్రతిబింబించిన పాటలు
- పశువుల కాపరి నుంచి పదాలచే కవిత్వాన్ని పండించిన కవి
- కోదాడ తెర తో అందెశ్రీది విడదీయరాని బంధం
- ప్రజల నరాలలో కంపనం సృష్టించిన పాటలు
- పలు అవార్డులు స్వీకరించిన అందెశ్రీ
- పద్మశ్రీ అవార్డుకు ప్రతిపాదించిన ప్రభుత్వం
- ప్రజలను ఆలోచింపజేసిన అందెశ్రీ పాటలు
- అందెశ్రీ మృతికి సంతాపం తెలిపిన మంత్రి ఉత్తమ్

ధూమ్ ధామ్‌తో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అందెశ్రీ

2 లో..



ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)
అద్భుత కవి, బడికి వెళ్లకపోయినా బ్రహ్మాండమైన కవిత్వాలు చెప్పిన కవి, తెలంగాణ కవి, గేయ రచయిత, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గీత రచయిత, ఆయన రాసిన పాటలు పల్లె యాసలో, పల్లె భాషలో ప్రజా జీవితాన్ని ప్రతిబింబించాయి. అన్యాయంపై పోరాడటానికి స్ఫూర్తినిచ్చాయి. ఆయన రాసిన పాటలు, సందేశాలు, సాహిత్యం ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. తెలంగాణ రాష్ట్ర సాధన లో జాతిని జాగృతం చేయడంలో చేసిన కృషి ఎనలేనిది. పశువుల కాపరి నుంచి పదాలచే కవిత్వాన్ని పండించిన కవి. జయ జయహే తెలంగాణ గీతాన్ని వ్రాసిన కవి అందెశ్రీ ఆకస్మిక మరణం ప్రతి ఒక్కరికి బాధను కలిగించింది. ఆయన మరణం దావనంలా వ్యాపించడంతో ప్రతి ఒక్కరిని తీవ్రంగా కలచివేసింది. 64 సంవత్సరాల వయసు కలిగిన అందెశ్రీ సోమవారం ఉదయం ఇంట్లోనే కుప్పకూలగా చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి

## గర్భిణీ మృతి కేసులో కామినేని ఆసుపత్రిపై సంచలన తీర్పు

2వ పేజీలో..

నల్గొండ: ప్రభాతవార్త
వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి చెందిన ఘటనకు సంబంధించిన కేసులో నల్గొండ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సంచలన తీర్పునిచ్చింది. బాధితురాలి కుటుంబ

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి

కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో(ప్రభాతవార్త)
ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. సోమవారం ఆయన భువనగిరి మండలంలోని



2వ పేజీలో..

## దునియా మెచ్చిన పోచంపల్లి

**(మొదటి పేజీ తరువాయి..)**

భారతదేశవ్యాప్తంగా భూదానోద్యమానికి నాంది పలికింది.అందుకే పోచంపల్లి భూదానోద్యమ జన్మభూమి"గా చరిత్రలో నిలిచిపోయింది.

**గాజుల పోచంపల్లి' నుంచి 'పట్టు పోచంపల్లిగా...**

స్వాతంత్ర్యానికి ముందు ఈ గ్రామం గాజుల పోచంపల్లి"గా పేరుపొందింది.అక్కడి వృత్తి వర్గాలు గాజులు, పూసలు, తేలియా రుమాళ్ల తయారు చేసి అరబ్ దేశాలకు ఎగుమతి చేసేవారు.తరువాత చేనేత కళలో ఇక్కత్ (టిటికీ) పద్ధతితో పట్టు వస్త్రాల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

**పోచంపల్లి ఇక్కత్ చీరలకు ప్రపంచమంతా పేరు**

'టిటికీ' లేదా 'ఇక్కత్' పద్ధతిలో రంగు అద్ది నేసిన చీరలు పోచంపల్లి ప్రత్యేకత.ఈ వస్త్రాలకు 2004లో భౌగోళిక గుర్తింపు లభించింది.ఈ పద్ధతి గుజరాత్, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో మూడు ప్రధాన కేంద్రాలలో మాత్రమే స్థిరపడింది.తెలంగాణలో పోచంపల్లి, పుట్టపాక, గట్టుప్పల, కొయ్యలగూడెం, ఎల్లంకి, చౌటుప్పల్, నారాయణపురం ప్రాంతాలు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి.

**ఆన్ లైన్ మార్కెట్లో యువతకు ఉపాధి...**

ఇప్పటి యువత సోషల్ మీడియా ద్వారా పోచంపల్లి పట్టు వస్త్రాలను ప్రపంచవ్యాప్తంగా విక్రయిస్తున్నారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విస్తృత వ్యాపారం సాగుతూ, ఏడాదిలోనే దాదాపు రూ.100 కోట్లకు పైగా వ్యాపారం జరుగుతోంది.ఇది స్థానిక యువతకు కొత్త ఉపాధి మార్గాలను సృష్టించింది.

**కోనసీమను తలపించే ప్రకృతి అందాలు..**

పిల్లాయిపల్లి సమీపంలోని మూసీ నది ప్రవాహం ఈ ప్రాంతానికి జీవాధారంగా నిలుస్తోంది.ఈ నీటి సౌకర్యంతో ధాన్యం ఉత్పత్తి విస్తృతంగా పెరిగి, యాదాద్రిభువనగిరి జిల్లా రాష్ట్రస్థాయి వ్యవసాయ అవార్డులను సొంతం చేసుకుంది.

**బెస్ట్ టూరిజం విలేజ్...**

భూదాన్ పోచంపల్లి గ్రామం (ప్రపంచ పర్యాటక సంస్థ) నిర్వహించిన ఉత్తమ టూరిజం గ్రామంగా అవార్డును గెలుచుకుంది.గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చేనేత కళలను పరిరక్షించడం వల్ల ఈ గుర్తింపు లభించింది. ఇది భారతదేశం నుండి అవార్డు గెలుచుకున్న మొదటి గ్రామం.

**నిత్యం సినిమా షూటింగ్ సందడి..**

హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం వల్ల పోచంపల్లిలో తరచుగా సినిమా షూటింగులు జరుగుతుంటాయి.భళారే విచిత్రం, శ్రీ, అతిథి, ఆగడు, కాటమరాయుడు, దుబాయ్ శీను, నామో వెంకటేశా, జై బోలో తెలంగాణ, యాత్ర, గీతగోవిందం, పుష్ప, అరవింద సమేత, మహానుభావుడు, నేనే రాజు నేనే మంత్రి తదితరంగా 300కు పైగా చిత్రాలు ఇక్కడ చిత్రీకరించబడ్డాయి.భూదానోద్యమం పుట్టిన నేల, పట్టు వస్త్రాల నిలయం, పర్యాటక ఆకర్షణగా ఎదిగిన పోచంపల్లి ఇప్పుడు ప్రపంచ పటంలో ఓ సాంస్కృతిక ప్రతీకగా నిలుస్తోంది.చరిత్ర, కళ, ప్రకృతి, ఆధునికత కలసి ఉన్న ఈ నేల నిజంగా దునియా మెచ్చిన పోచంపల్లి"గానే నిలిచింది.

## అందని లోకాలకు అందెశ్రీ

**(మొదటి పేజీ తరువాయి..)**

చెందారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. 2011 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమంలో చురు కుగా పాల్గొన్నారు. కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, భువనగిరి తదితర ప్రాంతాలలో చేపట్టిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచి ఉద్యమానికి ఊపు తెచ్చారు. సాహిత్య కార్యక్రమాల్లో కూడా పాల్గొని ఎంతో ప్రభావితం చేశారు. కోదాడలో పలుసార్లు తెర సాంస్కృతిక కళామండలి నిర్వాహకులు నిర్వహించిన సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొని తన పాటలు, మాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చారు. కోదాడ తెర సాంస్కృతిక కళా మండలితో ఆయనకు విడదీయరాని బంధం ఉంది. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు నియోజకవర్గాలలో ఆయన తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడంతోపాటు సాహిత్య కార్యక్రమాల్లో కూడా చురుకైన పాత్ర పోషించారు. ఆయన మరణం తెలియగానే సాహితీ ప్రియులు, తెలంగాణ వాదులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. గొప్ప సాహితీవేత్తను, రచయితను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మంచి తెలంగాణ ఉద్యమకారుడిని పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన పుడు అధికారిక గీతంగా పరిగణించబడిన ఉద్యమానికి ఊపిరి పోసిన గీతం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురి నాయకులతో, ప్రజా ప్రతినిధులతో, సాహితీవేత్తలతో ఆయనకు విడదీయరాని బంధం ఉంది. పెద్దగా చదువుకోకపోయినప్పటికీ తెలంగాణ గడ్డమీద ఎదిగిన మట్టి మనిషి. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో ఆయన పాటలు నదిలా ప్రవాహమై సాగాయి. ఆయన రాసిన జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి అనే పాట ప్రజల నరాలలో కంపనం సృష్టించింది. మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అనే మరో పాట ప్రజల్ని ఆలోచింప జేసింది. దళిత కుటుంబంలో జన్మించిన అందెశ్రీ అంచలంచెలుగా ఆకాశమంత ఎత్తు ఎదిగిన ప్రజావాగ్గేయకారుడు. ఆయన చేసిన సేవలకు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించి గౌరవించింది. 2024 సంవత్సరంలో దాశరథి కృష్ణమాచార్య సాహిత్య పురస్కారము అందుకున్నారు. 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆశువు కవిత్వము చెప్పడంలో అందెశ్రీదిట్ట. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం ఇచ్చారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ ఇచ్చి గౌరవించారు. 2015లో దాశరథి సాహితీ పురస్కారము అందుకున్నారు. 2015 లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం ఇచ్చారు.

## గర్భిణీ మృతి కేసులో కామినేని ఆసుపత్రిపై సంచలన తీర్పు

సభ్యులకు కోటి రూపాయల మొత్తాన్ని పరిహారంగా చెల్లించాలని నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశిస్తూ డిడిడిఆర్‌సి ప్రెసిడెంట్ మామిడి క్రిస్టోఫర్, సభ్యులు ఎస్. సంధ్యారాణి, కాటేపల్లి వెంకటేశ్వర్లు తీర్పునిచ్చారు. కేసు పూర్వాపరాల్లోకి వెడితే..ఫిర్యాదుదారుని తరుపు న్యాయవాది మేరెడ్డి నరసింహారెడ్డి కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెదకాపర్తి శివారు ఆరేగూడెం గ్రామానికి చెందిన అస్నాల స్వాతి గర్భం దాల్చింది. వైద్య పరీక్షల కోసం ఆమె కామినేని ఆసుపత్రిని ఆశ్రయించారు. రెగ్యులర్ చెకప్ లో భాగంగా 2018 జులై 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు వరుసగా ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. అయితే ఆసుపత్రికి చెందిన వైద్యుల సూచన మేరకు ప్రసవం (డెలివరీ) కోసం స్వాతి జులై 13వ తేదీన మధ్యాహ్నం 3.40 గంటలకు ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ గా చేరారు. ఈ సందర్భంగా సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ప్రసవం చేయాలని డాక్టర్లు పేర్కొన్నారు.ప్రసవం కోసం సిజేరియన్ ఆపరేషన్ ప్రక్రియలో భాగంగా పేషెంట్ స్వాతికి వైద్యులు అనస్తీషియా (మత్తుమందు) ఇచ్చారు. పండంటి బాబుకు స్వాతి జన్మనిచ్చింది. అయితే 14వ తేదీ ఉదయం 9.15 గంటల వరకు కూడా స్వాతి మెలకువలోకి రాలేదు. దీంతో స్వాతి కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యులను ప్రశ్నించారు. సిజేరియన్ ఆపరేషన్ సందర్భంగా తాము ఇచ్చిన మత్తుమందు దిగిపోయిందని, డోస్ సరిపోలేదనే ఉద్దేశంతో శస్త్ర చికిత్స సమయంలోనే రెండోసారి మత్తుమందు ఇచ్చినట్లు వైద్యులు సమాధానమిచ్చారు. అందువల్లే స్వాతికి మెలకువ రాలేదని, కాస్త సమయం పడుతుందని చెప్పారు.అయితే పేషెంట్ పరిస్థితిపై అనుమానం కలిగిన కుటుంబ సభ్యులు విషయంపై గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. దీంతో ఆరేగూడెం గ్రామ పెద్దలు కొందరు ఆసుపత్రికి చేరుకుని వైద్యులను గట్టిగా నిలదీశారు. ఇదే దశలో స్వాతిని ఐసీయూలోనికి తరలించారు. రాత్రి ఎనిమిది గంటలకు ఐసీయూలోకి తరలించినా ఉదయం 8 గంటల వరకు కూడా స్వాతి స్పృహలోకి రాలేదు. ఐసీయూలో స్వాతిని ఉంచిన బెడ్ మొత్తం రక్తంతో తడిసిపోవడాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు గమనించారు. ఈ నేపథ్యంలోనే స్వాతికి అత్యవసరంగా రక్తం ఎక్కించాలని, రెండు బాటిల్ల రక్తం కావాలని చెప్పారు. రక్తం ఎక్కించే ప్రక్రియ సఫలం కాలేదు. ప్రశ్నిస్తున్న కుటుంబ సభ్యులకు, బంధువులకు భిన్న సాకులు చెబుతూ వైద్యులు సమయం వెళ్లదీస్తున్నారు.స్వాతి పరిస్థితిపై తీవ్ర ఆందోళనకు గురైన బంధువులను, కుటుంబ సభ్యులను ఐసీయూలోకి రానివ్వకుండా నిలువరించారు. వైద్యులను స్వాతి బంధువులు, కుటుంబ సభ్యులు గట్టిగా నిలదీయడంతో చికిత్స కొనసాగుతోందని, కోమాలోకి వెళ్లిందని, వంద మందిలో ఎవరో ఒకరికి ఇలా జరుగుతుందని రకరకాల కారణాలతో బుకాయించారు. ఆ తర్వాత 14వ తేదీన ఉదయం 9.15 గంటలకు స్వాతి భర్త క్రాంతికుమార్ చేత 'హైరిస్క్' పత్రంపై సంతకం చేయించుకున్నారు. ఓ గంటన్నర సమయం గడిచాక స్వాతి చనిపోయినట్లు ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. దీంతో ఆమె కుటుంబ సభ్యుల, బంధువుల రోదనలు మిన్నంటాయి.ఈ ఘటనలో కామినేని ఆసుపత్రికి చెందిన వైద్యుల నిర్లక్ష్యంపై స్వాతి కుమారుడు అస్నాల దేవాన్ష్, ఆమె భర్త అస్నాల క్రాంతికుమార్, జీపీఏ హోల్డర్, స్వాతి తండ్రి సప్పాల సత్యానారాయణలు నల్లగొండ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (డిడిడిఆర్‌సి)ను ఆశ్రయించి ప్రముఖ న్యాయవాది మేరెడ్డి నరసింహారెడ్డి ద్వారా కేసు దాఖలు చేశారు. ఈ కేసులో ప్రతివాదులుగా కామినేని ఆసుపత్రి నిర్వాహకులనేగాక, ఆసుపత్రిలో స్వాతికి చికిత్స నిర్వహించిన డాక్టర్ మాధవి, డాక్టర్ సునీతా మిశ్రా, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మారుతిలను కూడా చేర్చారు.కేసు పూర్వాపరాలను విచారించిన నల్గొండ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (డిడిడిఆర్‌సి) కామినేని ఆసుపత్రి, వైద్యుల నిర్లక్ష్యాన్ని నిర్ధారించింది. చికిత్సలో నిర్లక్ష్యంగా వ్యవహరించి స్వాతి మరణానికి కారణమైనందుకు బాధిత కుటుంబ సభ్యులకు రూ. కోటి మొత్తాన్ని పరిహారంగా చెల్లించాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (డిడిడిఆర్‌సి) తీర్పునిచ్చింది. ఇందులో రూ. 90 లక్షలు స్వాతి కుమారుడు దేవాన్ష్ శౌర్య పేరుపై జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయాలని, మిగతా పది లక్షలు జీపీఏ హోల్డర్, స్వాతి తండ్రి సాపిడి సత్యనారాయణకు చెల్లించాలని తీర్పునిచ్చారు. అదేవిధంగా మరో లక్ష రూపాయలను జరిమానాగా విధిస్తూ, ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి చెల్లించాలని ఆదేశించారు.తీర్పు ప్రకారం కోటి రూపాయల పరిహారాన్ని నెల రోజుల్లోగా చెల్లించాలని, లేని పక్షంలో ఏటా 9 శాతం వడ్డీని కలిపి చెల్లించాలని ఆదేశిస్తూ డిడిడిఆర్‌సి ప్రెసిడెంట్ మామిడి క్రిస్టోఫర్, సభ్యులు ఎస్. సంధ్యారాణి, కాటేపల్లి వెంకటేశ్వర్లు తమ తీర్పు ద్వారా కామినేని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు. ఈ కేసులో బాధిత స్వాతి కుటుంబం తరఫున విజయవంతమైన వాదనను సాక్ష్యాధారాలతో కోర్టుకు వినిపించి, నివేదించిన ప్రముఖ న్యాయవాది మేరెడ్డి నరసింహారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులతోపాటు ఆరేగూడెం గ్రామ ప్రజలు అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి , మొక్క జొన్న ,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్,హమాలి,సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని ,ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్ ,ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం,పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు,అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వివి అప్పారావు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఎస్ఓ మోహన్ బాబు,డి సి ఓ పి. ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నివేదిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రోడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి,స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి , ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ ,వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టీసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి

చిమలకొండూరు, చండుపట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?" అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు గ్రామాలకు చెత్త ట్రాక్టర్లు రాకపోతు న్నాయని తెలపగా, వెంటనే జిల్లా పంచాయతీ అధికారి కి ఫోన్ చేసి రేపటి నుంచే గ్రామాలకు ట్రాక్టర్లు పంపాలని ఆదేశించారు.చివరి గింజ వరకు రైతుల ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు ఎంతమేర ధాన్యం కొనుగోలు జరిగిందన్నది, రోజువారీగా ఎంత ధాన్యం కాంటా వేసి కొనుగోలు చేస్తున్నారన్న వివరాలను ఆయనే వ్యక్తిగతంగా పరిశీలించారు.ధాన్యంలో తేమ శాతం తక్కువగా వచ్చిన వెంటనే నిల్వ చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ధాన్యం కుప్పలను టార్పాలిన్ కవర్లతో కప్పి రక్షించాల్సిందిగా సూచించారు.

# నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్

మిర్యాలగూడ, నవంబర్ 10. ప్రభాతవార్త:.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రైతుల కల్లాల వద్దే కాంటాలు వేసేందుకు గన్ని బ్యాగ్స్ ఇవ్వటంతో పాటు ట్రక్ షీట్ రాసి నేరుగా ధాన్యాన్ని మిల్లుకు తరలించడంలో సహకరించిన ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళ్తే సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకుండా నేరుగా మిల్లులకు పంపించినట్లు వివిధ దినపత్రికలు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్త లపై జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయమే తక్షణమే విచారణ నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. ఈ మేరకు సహకార అధికారి పత్యా నాయక్ ఈనెల 9న అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి విచారణ చేపట్టి రికార్డులను పరిశీలించారు. అవంతిపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి 14 మంది రైతులు ధాన్యం తీసుకురాగా మిర్యాలగూడ మండలంలోని బి. అన్నారం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పొలం నుండి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రం ఇంచార్జి కే సైదులుని కోరగా ఆలగడప క్లస్టర్ ఏఈఓ ఆఫ్రీన్తో నిర్ధారణ చేసుకున్న అనంతరం అదే కొనుగోలు కేంద్రం నుండి ఇరువురు రైతులకు సంబంధించిన 750 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ షీట్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల పొలాల నుండే నేరుగా ధాన్యం కొనుగోలు చేసి స్థానిక శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీకి పంపినట్లు డిసిఓ తన నివేదికలో పేర్కొన్నారు. మిల్లర్ ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంతో పాటు దిగుమతి చేసుకున్నట్లు అనుమతి జారీ చేయడంతో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయింది అదిగుమతి చేసుకున్నట్లు అనుమతి జారీ చేయడంతో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందన్నారు. నిబంధనలు అతిక్రమించి క్షేత్రస్థాయి నుండి ధాన్యం కొనుగోలు చేసి ట్రక్ సీట్ జారీ చేసినందుకు గాను వివారం నివేదిక రికార్డుల ఆధారంగా ఉద్యోగుల ఇద్దరినీ విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నంత వరకు ముందస్తు అనుమతి లేకుండా కార్య స్థానం వదిలి వెళ్ళరాదని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు మేలు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే ప్రభుత్వ సర్వీస్ నుండి తొలగిస్తుందన్నారు. .

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం, పత్తి కొనుగోళ్లు సాగాలి

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశాలు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రాబోయే ఖరీఫ్ సీజన్లో పంటల కొనుగోలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరా, సహకార, వ్యవసాయ, మార్కె టింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు పంటలను మార్కెట్యార్డులకు లేదా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో శుద్ధమైన తాగునీరు, తాత్కాలిక షెడ్లు, కుర్చీలు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతులు తమ పంటల తూకం, తేమశాతం నిర్ధారణ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా డిజిటల్ సిస్టమ్‌లను వినియోగించాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు, సేవా వాహనాలు, గన్ని సంచులు, ప్యాడీ క్లీనింగ్ మిషన్లు, మాచర్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.వర్షాలు, తుపానులు, వాతావరణ మార్పులు రైతులకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉన్నందున వాతావరణ విభాగం సమాచారాన్ని ప్రతిరోజూ ఫీల్డ్ అధికారులకు పంపిణీ చేయాలని, రైతులను మొబైల్ మెసేజ్‌ల ద్వారా అప్రమత్తం చేయాలని సూచించారు.రాబోయే మూడు నుంచి నాలుగు వారాలు అత్యంత కీలకమని, అధికారులు పహరా మోడ్‌లో పనిచేయాలని ఆదేశించారు. మిల్లర్లు, కాంట్రాక్టర్లు, హమాలీలతో సంబంధిత విభాగాలు ముందస్తుగా చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, పంట నిల్వ, రవాణా, చెల్లింపుల ప్రక్రియలో ఆలస్యం జరగకూడదని మంత్రులు స్పష్టంగా తెలిపారు.ముఖ్యంగా రైతుల పట్ల వ్యవహరించేటప్పుడు సానుభూతితో వ్యవహరించాలని, ఎక్కడైనా అవినీతి లేదా దుర్వినియోగం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థాయిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మిల్లర్లు, హమాలీలు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో ముందస్తు సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలోజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి రమణరెడ్డి, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సివిల్ సప్లై సంస్థ అధికారి రోజా రాణి ,మార్కెటింగ్ అధికారి సబిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అందెశ్రీ పాత్ర మరువలేనిది

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్



**భువనగిరి రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త:** భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందె శ్రీ చరిత్ర తెలంగాణ రాష్ట్రం మరువలేనిదని ఆయన యొక్క పోరాట ప్రతిమ, అన్యాయమవుతున్న తెలంగాణ రాష్ట్రంపై విప్లవాత్మకమైన పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్యం చేయడమే గాక కాకతీయ ఉస్మానియా యూనివర్సిటీలో ఉవ్వెత్తున విప్లవ జ్వాలలు రగిల్చారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆయన సేవ మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ బతుకులు మారుతాయని,12 వందల మంది బలి దానాలపై,కొంతమంది నిరంకుశ పాలనతో తెలంగాణ ఉద్యమాన్ని పక్కదారి పట్టించొద్దంటూ ఆయన పాటలతో చైతన్యపరిచిన గొప్ప కళాకారుడని, ఆయన మృతి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా గ్రంథాల చైర్మన్ అవేష్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రెజహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ, ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ములుగుపల్లిలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల పర్యటన

మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త
మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా మండల అధికారులు సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందమైన అనురాగ్ రంజన్ పటాస్, రాజ్ క్రిష్ణ ఝా, విపాశాయన తన్వాస్, క్రిష్ణ సి, విశేష్ సింగ్, తూషార్ సింగ్‌లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ, ఎంపీడీఓ నిశాంత్, తహశీల్దార్ దందు శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణి అనూష, ఏపీఓ కుమార స్వామి, ఏపిఎం వనిత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు దీప్తి, పశువైద్యాధికారి భరత్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిప్పర్తి నవంబర్ 10 ప్రభాత వార్త
పిట్టంపల్లి గ్రామం కట్టంగూరు మండలానికి చెందిన షేక్ జావిద్ భాష వయసు 28 సంవత్సరాలు అనునతడు తేదీ 9 11 2025 రాత్రి 8 గంటల 30 నిమిషాల సమయంలో తిప్పర్తి నుండి నల్గొండకు తన యొక్క మోటార్ సైకిల్ పై వెళుతూ రాయినిగూడెం గ్రామ శివారుకు వెళ్లేసరికి అదే సమయంలో వెనకాల నుండి వచ్చినటువంటి ఎర్టిగా కార్ నంబర్ గ07బీ1060 గల దాని డ్రైవర్ తన కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి మృతుడిని వెనకాల నుండి టక్కరి ఇవ్వడంతో అతను కిందపడిపోగా అతని పైనుండి కారు వెళ్లి మృతుడి తలకు నడుము పై ఎడమ కాలు విరిగి నల్గొండ గవర్నమెంట్ ఆసుపత్రికి చికిత్స గురించి తీసుకువెళ్లే లోగానే చనిపోయినాడు అని తండ్రి గౌస్ పాషా ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ వి.శంకర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు మృతుడికి భార్య రెండు సంవత్సరాలు మరియు ఒక సంవత్సరం గల ఇద్దరు కొడుకులు కలరు.

## లోక అదాలత్ లో కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

**భువనగిరి రూరల్ నవంబర్ 10ప్రభాతవార్త :** భువనగిరి కోర్టు ఆవరణలో సోమవారంజిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు ఆధ్వర్యంలోభువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాదులు, మధ్యవర్తిత్వ న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.రాజీ పడదగు క్రిమినల్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు మధ్యవర్తిత్వం వహించి సంబంధిత కక్షి దారులకు సలహాలు అందచేసి, రాజీ పరిష్కారము వలన కలుగు లాభాలను తెలియచేయాలని అన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని రాజు పడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి వి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ ప్రతిష్టాపన మహోత్సవం

బీబీనగర్, నవంబర్ 10 ప్రభాతవార్త:



మండలంలోని భట్టుగూడెం గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నిర్మింపజేసిన శివాలయంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కాటేపల్లి భవాని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శివలింగం ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా సోమవారం శివలింగంతో పాటు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గణపతి నందీశ్వరుడు విగ్రహాల ప్రతిష్టాపనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఈశ్వరోజు నర్సింహాచారి, మాజీ సర్పంచ్ గెగ్గలపల్లి పురుషోత్తంరెడ్డి, పద్మ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ రాం నరసింహ్మ, భాస్కర్ రెడ్డి, జంగయ్య యాదవ్ నివాస్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనల పై విద్యార్థులకు అవగాహన



*మునగాల, నవంబర్ 10, ప్రభాతవార్త :*

ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆకుపాముల లోని మాంటిస్సోరి పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై న, పోలీసు కళాభృందం తో విద్యార్థిని, విద్యార్థులకు ఎస్సై ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు, మానసిక స్థైర్యాన్ని సమస్యలను అధిగమించే ధైర్యాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. ఇంటర్నెట్ ను విద్యాభివృద్ధి అవసరాల మేరకు వినియోగించుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం అందించాలన్నారు. విద్యార్థినిలు క్రమశిక్షణ కలిగి తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి. మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. అనంతరం పోలీసు కళబృందం సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ లీమా రోస్, డైరెక్టర్ వెంక టేశ్వ రరావు, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, మునీర్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, సత్యం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ




*చిలుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త.*

చిలుకూరు మండలంలోని కట్ట కొమ్మ గూడెం.( రామాపురం) గ్రామంలోని హై స్కూల్ ఆవరణలో పాయిలి కోటేశ్వరరావు జ్యోతి గురు స్వామి 18 వ పడి( నారికేల) సందర్భంగా సోమవారం అయ్యప్ప స్వాముల భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మండల మహా పడిపూజ అగ్నిగుండం ప్రవేశం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, సమస్త దేవతా ప్రార్ధన, ధూపము, నైవేద్యము కర్పూర హారతి, శ్రీ అయ్యప్ప స్వామి పూజ, అయ్యప్ప స్వామికి 18 రకాల కలశాలతో అభిషేకము, పాలు, పెరుగునెయ్యితో అయ్యప్ప స్వామికి అభిషేకాలు 18 మెట్ల పడిపూజ నిర్వహించి స్వాములు పడిని లిగించారు. వివిధ ప్రాంతాల నుంచి మాలలు ధరించిన స్వాములు, భక్తులు అధిక



సంఖ్యలో రావడంతో కటకమ్మ గూడెం గ్రామం శ్రీ అయ్యప్ప స్వామి నామ స్మరణ లతో మారు మ్రోగింది. జంగి రెడ్డి స్వామి( హైదరాబాద్) భక్త బృందం ఆలపించిన భక్తి గేయాలు భజన పలువురిని ఆకట్టుకున్నాయి. మాలలు ధరించిన స్వాములకు, భక్తులకు భిక్ష, తీర్థప్రసాదాలు అందించారు. 18వ పడి సందర్భంగా పాయిలీ కోటేశ్వరరావు జ్యోతి దంపతులను అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు( తాంత్రి) ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠం గురు స్వామి తీపిరిశెట్టి బసవయ్య, ఎడ్లపల్లి చిన్న వెంకయ్య, అయ్యప్ప స్వామి కట్టకమ్మ గూడెం భక్త బృందం పాల్గొన్నారు.

## కంప చెట్లతో రాకపోకలకు ఇబ్బంది



*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త :*

మండలంలోని కరివిరాల క్రాస్ రోడ్డు నుండి చెన్నకేశవపురం మీదుగా మోతే వెళ్లే రహదారికి ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలకు చెట్లు గుబురుగా పెరిగాయి. ఈ రహదారి గుండా నిత్యం ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. సింగిల్ రహదారికి తోడు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీకొట్టుకునే పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత శాఖ అధికారులకు గుబురుగా పెరిగిన కంపచెట్లు తొలగించాలని పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ రహదారి ఉండ నడిగూడెం, మునగాల, మోతే మండలాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారు. వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో వెళ్లి వస్తుంటాయి. గుబురుగా పెరిగిన కంపచెట్లు ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. రాత్రి వేళల్లో మరింత సమస్యగా తయారైంది. అధికారులు స్పందించి వెంటనే కంపచెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త:*



గ్రామ పాలన అధికారులు ప్రజ లకు అందు బాటులో ఉంటు సేవలందిం చాలని నడిగూ డెం తహా సిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు. నడిగూడెం మండల కేంద్రంలో జిపిఓ కార్యాలయంను సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పట్ల రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా జి పి ఓ లు చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ లు గోపాలరావు, మల్సూర్, జిపిఓ లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో అభిషేకాలు



*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త :*

కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో, శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో అభిషేకాలు ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వ హించారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాల యాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొన్నారు. రత్నవరం, సిరిపు రం, రామచంద్రపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఉపవాస దీక్షలను ఆచరించారు. పంచా మృతాలతో పరమేశ్వరుడికి అభిషేకాలు నిర్వహించారు. పాలు పండ్లు నైవే ద్యంగా సమ ర్పించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ కార్తీక సోమ వార ప్రాధాన్యతను తెలియజేశారు. తీర్థ ప్రసాదాల వినియో గంతో కార్యక్రవ ాలను ముగిశాయి. ఆలయాల్లో ఆకాశ దీపోత్స వాన్ని నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో బులోరా డ్రైవర్ మృతి

*చిలుకూరు, నవంబర్ 10, ప్రభాతవా*



మ్తండల పరిధిలోని స్థానిక మిడ్స్ కళాశాల వద్ద కోదాడ హుజూర్నగర్ రహదారిపై రెండు వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాగర్ సిమెంటు ఫ్యాక్టరీ నుండి సత్తుపల్లి వెళుతున్న లారీ, కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్తున్న బులోరా వాహనాలు రెండు డి కొనడంతో బులోరా డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా పలువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేందర్ రెడ్డి తెలిపారు.




## విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం



*చిలుకూరు, నవంబర్ 10, ప్రభాతవా*

చ్తిలుకూరు మండల స్థాయిలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎం, గురువయ్య సోమవారం బహుమతులను అందజేశారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుగిళీతిగి, గిళీబిబీలీతి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంపిటేషన్సు 2025 లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు వీరే క్విజ్ : బి రవి జెడ్ పి హెచ్ ఎస్ చిలుకూరు. బి ఐశ్వర్య జడ్పీహెచ్ఎస్ చిలుకూరు. వ్యాసరచన: సిహెచ్ నవదీప్ జెడ్పిహెచ్ఎస్ బేతవోలు, బి ఐశ్వర్య జెడ్పిహెచ్ఎస్ చిలుకూరు. ఉపన్యాసము: పి చైత్ర జెడ్ పి హెచ్ ఎస్ చిలుకూరు, బి లక్షి ్మ జెడ్పిహెచ్ఎస్ బేతవోలు. బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిలుకూరు కరుణాకర్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవన సామర్థ్యం పై అవగాహన



*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతత తో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహకులు సిహెచ్ బాబు అన్నారు. సోమవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హృదయపూర్వక అనుభవ జీవన సామర్థం పై అవగాహన కల్పించారు. మెడిటేషన్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను స్లైడ్స్ ద్వారా వివరించారు. ప్రతి విద్యార్థి ఇంటిదగ్గర రోజు అరగంట పాటు ధ్యానం చేస్తే సంపూర్ణంగా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు అన్నారు .కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వెంకటరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ ప్రోగ్రాం ట్రైనర్లు సిహెచ్ కృష్ణ కే శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచినీటి సౌకర్యం

*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త :*



నడిగూడెం మండలం సిరిపురంలో ఖిమేలుకో యువతఖి యూత్ కమిటీ వారు అందించిన మంచినీటి ట్యాంకులను సోమవారం ప్రారంభించారు. ఇటీవల హైస్కూల్ కు 500లీటర్లు, ప్రైమరీ స్కూల్1కు 300లీటర్లు కెపాసిటీ గల వాటర్ ట్యాంకులను యూత్ సభ్యులు బహుకరించారు. అలాగే ఈ విద్యా సంవత్స రం స్కూళ్లకు సరిపడా మినరల్ వాటర్ కూడా ఉచితంగా అందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డర్రా ఉపేందర్, యన్.ప్రవీణ యూత్ సభ్యులను శాలువలతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చిలకల పృధ్వి, కె.రమేష్, మండవ నాగరాజు, నరేష్, సురేష్, ప్రదీప్, వేణు, గ్రామ పెద్దలు తాల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రహిత చేతి సంచుల పంపిణీ



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 28లో ప్రభుత్వ రేషన్ చౌక ధరల దుకాణాల లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ వినియోగదారు లకు పర్యావరణ రహిత సంచు లను ఇవ్వగా వాటిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీ పీ సి సి రాష్ట్ర మాజీ జాయిం ట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు లు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆధ్వ ర్యంలో ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నా రని తెలిపారు. నిరుపేద బడుగు బలహీన వర్గాలకు దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా సంక్షే మ పథకాలతో రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల మంజూరు అలాగే పర్యావరణ రేషన్ లబ్ధిదారులకు రేషన్ షాపు ల ద్వారా సంచులను పంపిణీ చేయటం జరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షు డు జక్కుల మల్లయ్య, ఎంఎ అబ్దుల్ మజీద్, బొడ్డు గోవిందరా వు, ముషం సత్య నారాయణ,పి రామ్మూర్తి, గంజి శివ,గుంజ శాం తి, సీత మ్మ, మమత, అనిత, జాఫర్ బి,ధనలక్షి ్మ, లక్ష ్మమ్మ, సరస్వతి, సుజాత, సుగుణ, వెంకటనర్స మ్మ తదితరులు పాల్గొన్నారు..

## గల్లంతైన డ్రైవర్ మృతదేహం లభ్యం


గరిడేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంట సమీపంలో ఉన్న సాగర్ ఎడమ ప్రధాన కాలవలో ఆదివారం గల్లంతైన లారీ డ్రైవర్ ఈట శ్రీకాంత్ మృతదేహం సోమవారం లభ్యమయింది. మండలంలోని పొనుగోడు రిజర్వాయర్ గేట్ల వద్ద మృతదేహం లభ్యమైనట్టు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ కు చెందిన ఈట శ్రీకాంత్ ఆదివారం ప్రమాదవశాత్తు సాగర్ ఎడమకాలలో గల్లంతైన విషయం తెలిసింది. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీం తో గాలింపు చర్యలు చేపట్టగా రిజర్వాయర్ గేట్ల సమీపంలో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భీమ లింగేశ్వర స్వామిఆలయం లో భస్మాభిషేకం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త :





హుజూర్ నగర్ పట్టణం లో ని భీమ లింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం 3 వ సోమవా రం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. 108 కేజీల భస్మం( విభూతి)ను పట్ట ణంలో ఊరేగింపు నిర్వహించి అనంతరం దేవాలయానికి తీసు కొచ్చారు. ముందుగా స్వామివా రికి ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస శర్మ, దేవులపల్లి సుబ్ర హ్మణ్యశర్మ లు మహాన్యాస పూ ర్వక రుద్రాభిషేకం అనంతరం శాస్త్రో క్తం గా భస్మాభిషేకం నిర్వ హించారు. అనంతరం నీరాజనం మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద విని యోగం చేశారు. తెల్లవారు జా ము నుంచి మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవాల యం లో కార్తీక దీపాలు వెలిగిం చారు. సాయంత్రం ఆకాశదీపం తో పాటు అమ్మ వారికి కుంకు మార్చన, లలిత సహస్ర పారా యణం, శివ సహస్రనామ స్తోత్ర పారాయణం, స్వామివారికి పల్లకి సేవ, మంత్ర పుష్ప నీరాజ నాలు, భక్తులకు తీర్థప్రసాదాలు అందించే కార్యక్రమాలు జరిపా రు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, కీతా మల్లికార్జునరావు, కోటా సూర్యప్రకాష్ రావు, ఓరు గంటి నాగేశ్వరరావు, కంచర్ల అరవింద రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిన్నం సురేష్, పొనుగుపాటి అశోక్, క్రాంతి రెడ్డి, శీలం సైదు లు, నరసింహారావు, తదితర భక్త బృందం పాల్గొన్నారు

## నేటి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త



నవంబర్ 10 నాగార్జునసాగర్ ఎంజేపీ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 19 క్రీడా పోటీలను ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సాగర్లోని బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా విద్యాధికారి బిక్షపతి, ఆర్ సి ఓ స్వప్న మరియు డిసిఓ సంధ్య తదితరులు పాల్గొంటారని ఈ క్రీడా పోటీలలో 14 కళాశాలలో 16 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొంటారని, క్రీడా పోటీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు...

## రోడ్డెక్కిన పత్తి రైతులు



హాలియా, (గుర్రంపోడు) ప్రభాతవార్త నవంబర్ 10 .

గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నల్గొండదేవరకొండ రహదారిపై రైతులు ఎడ్ల బండ్లతో తెచ్చిన పత్తి మూటలతోటి రాస్తారోకో నిర్వహించారు. పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి, మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.రైతుల ఆందోళనతో నల్గొండ దేవరకొండ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో, ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు.సీసీఐ కొనుగోలు కేంద్రాలలో సమస్యల కారణంగా, రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు (మద్దతు ధర కంటే చాలా తక్కువ) అమ్ముకోవలసి వస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు. ఎలాగైనా అధికారులు పత్తి కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించి, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని రైతుల డిమాండ్ చేశారు.అధికారుల హామీతో రైతులు తమ ధర్నాను విరమించుకున్నారు.

## ఘనంగా లింగారెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవూర నవంబర్ 10 ప్రభాతవా



మ్మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పెద్దవూర మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బుగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోల సైదులు, ఊర వెంకన్న, కిషన్, కోట లక్ష ్మయ్య, బొడ్డు వెంకట్, కిలా

## కన్నులపండువగాకోటిదీపోత్సవములు

మేళ్ళచెర్వు నవంబర్ 10 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో సోమవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా కోటిదీపోత్సవ కార్యక్రమాలు ఆకాశ దీపోత్సవములు, అభిషేకములు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



పెద్దవూర నవంబర్ 10 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యం, పత్తిని కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేసి రైతాంగాన్నీ ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్షీ ్మనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన ధాన్యం,పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం బాగా పండిందని రైతాంగం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి రోజుల తరబడి ఉండకుండ యుద్ధ ప్రాతిపదికన కోనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోడి నాగార్జున , దుబ్బ రామచంద్రయ్య, ఎస్.కె బషీర్, దోరపల్లి మల్లయ్య, గజ్జల కృష్ణారెడ్డి,దుబ్బ కొండల్, టి రామకృష్ణ, బగ్గు నాయక్, పాల్గొన్నారు.

## సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు



పెద్దవూర నవంబర్ 10 ప్రభాతవార్త

సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. సోమవారం పెద్దవూర మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటారన్నారు. విద్యాభివృద్ధి వలనే సకల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. విద్య ఉంటేనే మనిషికి అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మండల ఇంచార్జ్ తాసిల్దార్, విద్యాధికారి తరి రాము, పి ఆర్ టి యు పెద్దవూర మండల శాఖ అధ్యక్షులు ఇరుమాది పాపి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, యుటిఎఫ్ అధ్యక్షులు కృష్ణ, అవార్డు గ్రహీతలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పొట్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కూన్రెడ్డి రామ్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ఉపేంద్రమ్మ,, ప్రమీల, రహీం, భాష, శిళిగిగీ సంఘ నాయకులు వీరారెడ్డి, లక్షీ ్మప్రభ, రూపా రెడ్డి, దేవేందర్, ఈనాటి అన్నదాత కుందూరు జానారెడ్డి ఉపా ధ్యాయ అవార్డు దినోత్సవం శాలువా అండ్ జ్ఞాపికల దాత వడ్లపల్లి వెంక టేశ్వర రెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,శకుంతల, ప్రసన్న వెంకన్న ప్రమీల, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత వెంకట్రావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 10:

హాలియా టౌన్ నందు సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున మంగళవారం 33/11రేజు హాలియా సబ్స్టేషన్ నందు 11[illegible] హాలీయా టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఉదయం 9:30గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ ధనరాజ్ కుమార్ సోమవారం తెలిపారు. కావున గృహ , వాణిజ్య మరియు పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని కోరారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగిద్దాం.



*. గట్టుపల్ 10 నవంబర్, ప్రభాతవార్త:*

భారతం విప్లవ ఉద్యమ చరిత్రలోరైతాంగ సాయుధ పోరాటంలో నవంబర్ నెలకు విశిష్టమైన విశిష్టమైన స్థానం ఉందని సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా కొండే సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎందరో విప్లవ ఉద్యమ అగ్రశ్రేణి నాయకులు ఈ నెలలోని అమరులయ్యారని తెలిపారు. సిపిఐ ఎం ఎల్ ఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ నెల 9 వరకు అమరవీరుల వర్ధంతి వారోత్సవాల నిర్వహిస్తుందని అందులో భాగంగా గట్టుపల్ సభను కూడా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిని విప్లవ శ్రేణులు, ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని దోపిడి, పీడనల నుండి విముక్తి కోసం ప్రతిఘటన ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదే అమరుల ఆశయాలకు నిజమైన నివాళి అర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు డివిజన్ కార్యదర్శి వల్లూరు మహేష్, నాయకులు గడ్డం నరసింహ, మాడుగుల దాసు, బాల యాదయ్య, కాసు యాదయ్య, సిల్వర్ వెంకటేశం, పెద్దగాని చంద్రయ్య, సీనియర్ నాయకులు సత్తయ్య, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

*మఠంపల్లి. నవంబర్ 10 ప్రభాతవార్త.*




మండల కేంద్రంలోని అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 540 లోని 46 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని పెదవీడుగ్రామానికి చెందిన దేవ బిక్షం మాదిగ సోమవారం కలెక్టరేట్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ ఎదురుగా ఉన్న 540 సర్వే నెంబర్ లోని 46 ఎకరాలు ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని కొంతమంది ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు గతంలో ఇదేభూమిపై పలుమార్లు ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదులు చేసి ధర్నాలు చేయడంతో ప్రభుత్వ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఏదేచ్ఛగా ఆక్రమణల పర్వం కొనసాగుతోందని అన్నారు పరిమార్లు తాసిల్దార్ కు ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి..

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 10 ,ప్రభాతవా*

నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన రూ 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కర్నేష్, గ్రామ కార్యదర్శి వట్టికూటి శ్రీకాంత్ , నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ నూతన కార్యవర్గ ఎన్నిక



*కొండపల్లి, 10 నవంబర్, ప్రభాతవార్త:*

ఏబీవీపీ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కొండమల్లేపల్లి కార్యదర్శిగా పర్వతం దినేష్, జాయింట్ సెక్రటరీలుగా స్పందన, వైష్ణవి, మేఘన, కుమార్, గణేష్, హేమంత్, సాయి చరణ్ద్ లు ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్లుగా శిరీష, నందిని, మురళి, లక్ష్మణ్, రాకేష్, రాఘవేంద్ర, సందీప్, నగర గర్ల్స్ కన్వీనర్లుగా సుష్మిత, అనుష్క, నగర సోషల్ మీడియా కన్వీనర్ గా చరణ్, స్టూడెంట్ ఫస్ట్ డెవలప్మెంట్ కన్వీనర్ గా మహేష్ , ఆరిఫ్, స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ గా రాకేష్, యశ్వంత్ లు ఎన్నిక కాగా, నగర కార్యవర్గ సభ్యులుగా మానస, స్వప్న, లోహిత, అమ్ములు, అఖిల్, సందీప్, తదితరులను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో ఏబీవీపీ నల్లగొండ విభాగం ప్రముఖ కత్తుల ప్రమోద్ కుమార్, హాస్టల్ కన్వీనర్ ఎల్లమల్ల గోపీచంద్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతికి సంతాపం



*గచ్చుపల్, 10 నవంబర్ ప్రభాతవార్త:*

తెలంగాణ గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ మృతి పట్ల గట్టుపల్లి మండలం వెల్మ కన్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. బి. రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత అందె శ్రీ మరణ వార్త ఎంతో బాధాకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు, సాహిత్యం విశేష ప్రేరణగా నిలిచాయని తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ఒక గొప్ప కవిగా, రచయితగా స్ఫూర్తిదాయక స్థానం పొందారని, ఆయన రచనలు తెలుగు సాహిత్యానికి చిరస్మరణీయమైన మన్నె తీసుకువచ్చాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిమ్మల లింగయ్య, అద్దంకి దేవదాస్, దేవరకొండ వాచస్పతి, మల్లయ్య, మల్లేష్, జపనీసా బేగం, పరమేష్, తదితరులు పాల్గొన్నారు

## చేనేత మహాధర్నా కరపత్ర ఆవిష్కరణ



*గట్టుపల్, 10 నవంబర్, ప్రభాతవార్త:*

చేనేత మహా ధర్నాను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గట్టుపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత మహా ధర్నా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాదులో నిర్వహించే చేనేత మహాధర్నా ద్వారా చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, చేనేత సమస్యలు బలంగా వినిపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేనేత కార్మికుల కు ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడచినా ,చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేదని, చేనేత ఆకలి చావులు ఆగాలంటే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కమిషనర్ కార్యాలయం ముందు జరగబోయే ఈ ధర్నాను విజయవంతం చేయాలని చేనేత కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, మండల అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, నాయకులు ఏలేశ్వకుమార్, కర్నాటి యాదయ్య, చెరిపిల్లి సత్యనారాయణ, గడ్డం నరసింహ, మండల కిరణ్, కుకుడాల అశోక్, కుకుడాల స్వామి, కర్నాటి ప్రవీణ్, దోర్నాల నరసింహ, చెరుపల్లి గిరి, జల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఆంజనేయ స్వాములకు అన్న ప్రసాద వితరణ...




*...కొండమల్లేపల్లి,10 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున దేవరకొండ రోడ్డు నందు గల దుర్గా మాత నగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పట్టణ వాస్తవ్యులు లింగాల మయూరి రవీందర్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యుల నామకరణం పై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో స్వాములు వస్కుల శ్రీనివాస్, భూతరాజు ఆంజనేయులు, వస్కుల కాశయ్య, భూతరాజు దాసు, వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చైతన్య వేదిక డివిజన్ అధ్యక్షుడుగా కిరణ్ కుమార్

*చండూరు,10 నవంబర్, ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్ కు చెందిన లింగోజు కిరణ్ కుమార్ సమాచార హక్కు చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షుడుగా సోమవారం ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద అభిమానంతో ఈ బాధ్యతను అప్పగించిన సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాహితం కోసం సమాచార హక్కు చట్టం అమలుపట్ల చిత్తశుద్ధితో కృషి చేయడంతో పాటు ప్రజాసేవ కార్యక్రమాల్లో తన వంతు కృషి చేస్తానని కిరణ్ కుమార్ తెలిపారు.

## డాన్ బోస్కో కళాశాలలో పోటీ పరీక్షల శిక్షణ తరగతులు



*చండూరు,10 నవంబర్, ప్రభాత వార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల డాన్ బోస్కో కళాశాల లో గ్రామీణ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం కోసం డాన్ బోస్కో ,క్వాటం మైండ్ ఐక్యా సంయుక్తంగా వివిధ పోటీ పరీక్షలు ఐఐటి, నీట్, ఈపీసెట్ యూపీఎస్సీ తదితర శిక్షణా తరగతులను రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వీణ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయి నుండి నిరంతరం కష్ట పడినట్లయితే పోటి పరీక్షలయందు విజయం సాధించడం సులభమవుతుంది అని , తాను కూడ క్వాంటం మైండ్స్ సంస్థ ద్వారా శిక్షణ పొంది అతి తక్కువ సమయంలో గ్రూప్ 1 సాధించానని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో నిరంతర శ్రమతో సరియైన మార్గదర్శకత్వం లో ముందుకు వెళ్లి విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ ఫాదర్ రాజేష్, ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్, క్వాంటం మైండ్ ప్రతినిధులు అంతిక్, కల్యాన్ మురళి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కవి రచయిత అందె.శ్రీ.కి ఘన నివాళులర్పించిన కన్వీనర్ చెట్టుపల్లి కాశీరాం

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 10



కవి రచయిత సాహితి వేత్త గాన కోయిల నంది అవార్డు పద్మశ్రీ అవార్డు పురస్కార గ్రహీత అందెశ్రీ ( అందే ఎల్లయ్య) హైదరాబాద్ లాలాగూడ లోని తన నివాసంలో తెల్లవారుజామున కుప్ప కూలి పడిపోయాడు కుటుంబ సభ్యులు వెంటనే గాంధీ ఆసుపత్రి కి తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ ఈ ఉదయం 7 గంటల 45 నిమిషాలకు తుది శ్వాస విడిచారు వారి అకాల మరణానికి బహుజన మహాసభ.(తీబీ) నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశీరాం అధ్యక్షతన ఈ కార్యక్రమం నక్రేకల్ మెయిన్ సెంటర్లో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ.(తీదిశి) నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ అందెశ్రీ తన జీవితకాలం పశువుల కాపరి నుండి ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ అణగారిన కులాల సామాజిక న్యాయ తెలంగాణ దిశగా ఆయన గొంతు ఎత్తి సూర్యాపేటలో మారోజు వీరన్న నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ మహాసభలో తెలంగాణ డప్పు దరువు నాకేది బతుకు దేరువు మానవత్వం ఉన్నవాడు మచ్చుకైనా కనపడడు మొదలుకొని తెలంగాణ గేయం జయ జయహే తెలంగాణ గీతాన్ని రచించి ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు పురస్కారం దక్కించుకున్న మహనీయునికి బహుజన కమ్యూనిస్టు పార్టీ సామాజిక ఉద్యమ జోహార్లు అర్పిస్తుంది ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి ఐ ఎఫ్ టి యు నాయకులు మామిడి ఎల్లయ్య ఏఐకేఎంఎస్ నాయకులు పుట్ట సత్యం సిపిఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి దుర్గం సైదులు సిపిఐ ఎంఎల్ పార్టీ ఐఎఫ్టియు జిల్లా నాయకులు దుర్గం రమేష్ నాయి బ్రాహ్మణ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు మేడిపల్లి సైదులు ఓ బి సి జాతీయ అధ్యక్షులు కాడింగుల యాదగిరి బి ఎం ఎస్ నకిరేకల్ డివిజన్ నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి మల్లేష్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అందెశ్రీ కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది




# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆకాశ దీపోత్సవం

కట్టంగూర్, నవంబర్ 10,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆలయ పూజారి శ్రీరాముడు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఒత్తులు వెలిగించి నూనె వేసి ధ్వజ స్తంభాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆకాశ దీపోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.

# విద్యార్థులకు ఉచిత కంటి, ఆరోగ్య వైద్య శిబిరం

చిట్యాల రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :







చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల కోసం దివీస్ లేబరోటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి, ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ లు 200 మంది విద్యార్థులకు కంటి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఈసందర్భంగా ఆ పాఠశాలల హెచ్ఎంలు రమాదేవి, హేమలత మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికే కాకుండా ఆరోగ్య పరిరక్షణకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో దివీస్ పరిశ్రమ ప్రతినిధులు ఎస్. సాయికృష్ణ, జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సోదరుడి కుమార్తె రచన - అన్ష్మమాన్ వివాహ రిసెప్షన్ వేడుక

వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి,మంజుల కుమార్తె రచన, కేంద్ర మాజీ హోంశాఖ అదనపు కార్యదర్శి మోడుగు గోపాల్ రెడ్డి, అర్పిత దంపతుల కుమారుడు అన్ష్మమాన్‌ల వివాహ రిసెప్షన్ వేడుక హైదరాబాద్ లోని నవాయా కన్వెన్షన్ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందమయం, సాఫల్యమయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ, ఏపీ మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి పట్ల ప్రమోద సాహితీ సంతాపం

చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త :

ప్రముఖ సినీ గేయ రచయిత, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ (అందె ఎల్లయ్య) మృతి పట్ల ప్రమోద సాహితీ తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, ప్రమోద సాహితి అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, కవి రచయిత కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కందిమల్ల రాంరెడ్డి, ఎల్లోజు బ్రహ్మచారి, దాసరి శ్రీరాములు, పిల్లలమర్రి కృష్ణ, సిలువేరు నరసింహ తదితరులు సోమవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. అందెశ్రీ రచనలు తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించాయని, ఆయన సాహిత్య సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు.

# తిప్పర్తిలోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

తాసిల్దార్ ఆర్ రామకృష్ణ



**తిప్పర్తి నవంబర్ 10 ప్రభాత వార్త** తిప్పర్తి సబ్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ధాన్యం కొలువలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు . గత వారం రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ నిర్వాహకులు బస్తాకు40 కిలోల 700 ప్రభుత్వ నిబంధనలు ఉండగా వాటిని ధిక్కరిస్తూ 41 కిల 200 పైగా పెడుతున్నారని రైతులు ఆరోపిస్తుండడంతో. రైతుల వివరాలు తాసిల్దార్ రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొనుగోలు కేంద్రాలు నడపాలని రైతులకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలని పిఎసిఎస్ నిర్వాహకులకు హెచ్చరించారు

# గీర్వాణి పాఠశాలలో అందెశ్రీ కి ఘనంగా నివాళులు

చొప్పదండి ప్రభాతవార్త,

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందే శ్రీ కి చొప్పదండి పట్టణంలోని గీర్వాణి యాజమాన్యం విద్యార్థులు ఘనంగా నివాళులను అర్పించారు, గీర్వాణి పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ అందే శ్రీ గురించి వివరిస్తు వారు ఎన్నో అవర్డ్స్ అందుకోవడం జరిగిందని ,వారు ఎన్నో మహనీయమైన రచనలు అందించారని మన తెలంగాణ కీఎన్నో సేవలు సమకూర్చారని తెలిపారు.ఈ కార్యక్రమమ్ లో కోఆర్డినేటర్ కోడూరి నాగరాజు,సిరిపురం శ్రీనివాస్,యోగా మాస్టర్ ,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఆ మహనీయునికి ఘనంగా నివాళ్ళు అర్పించారు

# తెలంగాణ రాష్ట్రస్థాయి తై క్వాండో ఛాంపియన్షిప్ 2025 సుశాంత్

నవంబర్ 10 ప్రభాతవార్త తిప్పర్తి

తెలంగాణ రాష్ట్రస్థాయి తై క్వాండో ఛాంపియన్షిప్ పోటీలో భాగంగా నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం కేశరాజుపల్లి గ్రామం మెండే సుశాంత్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయిలో తై క్వాండో సీనియర్ విభాగంలో ఛాంపియన్ గా రాష్ట్రస్థాయి బంగారు పథకాన్ని సాధించడం జరిగింది వచ్చే నెల డిసెంబర్ లో జరిగే జాతీయస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి సుశాంత్ ప్రతినిథ్యం వహిస్తారని ఆ పోటీలో పాల్గొనబోతున్నారని కోచ్ యూసఫ్ కమల్ తమ విద్యార్థి పట్ల మరియు అతనికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తపరిచారు జాతీయ స్థాయిలో కూడా నా విద్యార్థి పట్ల పూర్తి నమ్మకం భరోసా ఉన్నట్లు తెలంగాణకు తై క్వాండో తరపున బంగారు పథకాన్ని సాధించే విధంగా కసరతులు చేపిస్తానని తెలుపడం జరిగింది అన్నారు



# నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నది

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకుతెలియజేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 10** సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి , మొక్క జొన్న ,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మరో 70 కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతున్నదని ,ఇటీవల వర్షాలకు దాన్యం సేకరణకు కొద్దిగా ఇబ్బంది కలిగినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. 4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేశారని ఆమె వివరించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి తేమను పరిశీలించేందుకు 83 తేమ కొలిచే యంత్రాలు కావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎల్1 కేంద్రాలు నల్గొండ లోనే ఉన్నందున వీటిని కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరగా, ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందిస్తూ తక్షణమే అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు . జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను, 15 మిల్లులను ఇది వరకే ప్రారంభించడం జరిగిందని ,అయితే ఎల్ 1 కేంద్రాలలో 50!! కొనుగోళ్లు జరిగితేనే ఎల్2 కేంద్రాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుందని,ఎల్ 1 ,ఎల్ 2 నిబంధనల విషయంపై ఆలోచించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంటుందని, అందువల్ల అధికారు లందరూ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి పంపించాలి. అంతకు ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్,హమాలి,సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని ,ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టా లి, పత్రి కలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిరక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్ ,ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం,పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, అది కారులు ప్రత్యేక శ్రద్ధ వహించా లని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,మార్కెటింగ్ ఏడి చాయ దేవి ,జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఎస్ఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

నల్లగొండ వార్త

## నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎండి మహమ్మద్ అలీ**



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 10** నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మన సంస్కృతి పరీక్ష విభాగం ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఎండి మహమూద్ అలీ తెలిపారు. ఆదివారం నాడు ఆయన వివరాలను వెల్లడిస్తూ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే స్టేట్, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ విద్యార్థులు అర్హులన్నారు. ఒలంపియాడ్ కు ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 21వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకుపరీక్ష జరుగుతుందన్నారు. విజేతలకు ఫిబ్రవరి నెలలో జరిగే అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ల్యాప్ టాప్, నగదు బహుమతులను అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారంనేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు తమ పాఠశాలలతో పాటు మరో మూడు పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేయించిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేయనున్నామని ఎండి మహమూద్ అలీ తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్య అతిధుల చేతులమీదుగా ఒక్క ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయానికి 5000 నగదు జ్ఞాపిక ప్రశంసాపత్రం అందించి సత్కరించనున్నామని ఆయన తెలిపారు. వివరాలకు 9866367419, 7396049947 నెంబర్లకు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# యాంటీ ర్యాగింగ్ పై ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్**

**యాంటీ ర్యాగింగ్ కమిటీ, ఎప్పటికప్పుడు మీటింగ్స్ నిర్వహించి విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి**



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 10** నల్లగొండ పట్టణ కేంద్రంలో మెడికల్ కాలేజ్‌లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో జిల్లా యస్పి మాట్లాడుతూ, "ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి" అని, తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెల్కొనాలని, సీనియర్లు, జూనియర్లు అని బేదం వీడనాడుతూ, "నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు" అనే విషయం మరచిపోవద్దు" . తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమాన పరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్ధాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని, ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని చెప్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ "ర్యాగింగ్ అనే భూతాన్ని కళాశాల నుండి తరిమేయాలని" సూచించారు.ఎంతో కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకొని ర్యాగింగ్ అనే క్షణిక పాశవిక ఆనందానికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధపడతారో కూడా గుర్తు పెట్టుకోవా లి. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్పి సిఐ రాము,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర హోండా విజేతలకు బహుమతులు అందజేత



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 10** విఘ్నేశ్వర హోండా షోరూం ఆధ్వర్యంలో దసరా దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సోమవారం నల్గొండ హైదరాబాద్ రోడ్ లోని విఘ్నేశ్వర షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్, శ్రీ హర్ష, హోండా కంపెనీ సేల్స్ ఏరియా ఇన్చార్జ్ మనీష్ లు మొదటి బహుమతి జాన్ పాడు కు చెందిన రూపావత్ శంకర్ కు, రెండో బహుమతి మాడుగుల పల్లి మండలానికి చెందిన వేముల సతీష్, మూడవ బహుమతి చిట్యాల మండలానికి చెందిన బొల్లంపల్లి కృష్ణయ్య, నాలుగవ బహుమతి చండూర్ కు చెందిన కల్లెట్ల మాధవి లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆంజనేయులు, విజయ, సేల్స్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్ 10 ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారు లతో ఆమె ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.పిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లైతే సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయ్యనికి తెలియజేయాలని ఆమె కోరారు. ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా కేంద్రం నుండి కింది స్థాయివరకు జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం 94 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 31ఫిర్యాదులు,రెవిన్యూ శాఖకు 63 ఫిర్యాదులు వచ్చాయి.ఒవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదుళ్లను స్వీకరించారు.



# బ్యాంకు గ్యారంటీ లు చెల్లించాల్సిందే

**నిజాయితీ రైస్ మిల్లర్లకు తప్పని నిబంధనలకొర్రీలు**
**ఎగుమతులు లేక మిల్లుల్లో పేరుకపోతున్న బియ్యం స్టాక్ లు**
**ఆరేళ్లుగా ఆగిపోయిన బకాయిలుఖాళీ బస్తాలను సాకుగా చూపుతున్న సివిల్ సప్లై శాఖ**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

పరేషాన్‌లో ఉన్న మిల్లర్లు ఇప్పుడు రెండు వైపుల కత్తిలా ఇరుక్కున్నారు. ఒకవైపు బ్యాంకు గ్యారంటీలు తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తే, మరోవైపు ఎగుమతులు నిలిచిపోవడంతో మిల్లుల్లో లక్షల క్వింటాళ్ల బియ్యం స్టాక్‌గా పేరుకుపోతోంది.సీఎంఆర్ (సివిల్ సప్లైస్ మిల్లింగ్ రైస్) పైనే ఆధారపడి కొనసాగుతున్న యాదాద్రి జిల్లాలో ఎక్కువ శాతం మిల్లులు ఈ సీజన్‌లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మిల్లర్లు చెబుతున్నదేమిటంటే ఆరేళ్లుగా మిల్లింగ్ చార్జీలు బకాయిగా ఉన్నాయి, ప్రభుత్వ విభాగాలు ఆ బకాయిలను విడుదల చేయకపోవడంతో బ్యాంకు లావాదేవీలు స్తంభించిపోయాయని పలువురు రైస్ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖాళీ బస్తాలు అందుబాటులో లేవని సాకుగా చూపిస్తూ సివిల్ సప్లై శాఖ బియ్యం లిఫ్టింగ్‌ను వాయిదా వేస్తోందన్న ఆరోపణ సైతం లేకపోలేదు .దీని ఫలితంగా మిల్లుల్లో రైస్ కుప్పలు పేరుకుపోతున్నాయి. మిల్లర్లు చెబుతున్నట్లుగా, ఆరేళ్లుగా ప్రభుత్వం చెల్లించాల్సి న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు, డ్రైయింగ్ ఖర్చులు తదితరాలు కోట్ల రూపాయల్లో బకాయిలుగా ఉన్నాయి. ప్రతి ఏడాది బియ్యం రికవరీ రేటు, క్వాలిటీ చెక్ పేరుతో కొంత మొత్తాన్ని వాయిదా వేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం, చివరకు సీఎంఆర్ తీసుకోవడంలోనే నిమగ్నమైందని మిల్లర్లు ఆరోపిస్తున్నారు

**సీఎంఆర్‌పైనే ఆధారపడిన మిల్లులు..**

.ఉమ్మడి నల్గొండ జిల్లాలో నమోదైన 300 రైస్ మిల్లుల్లో 70 శాతం మిల్లులు సీఎంఆర్‌పైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఇతర ప్రైవేట్ బయ్యర్లు లేకపోవడంతో మిల్లులు తమ యూనిట్లు మూసివేయకుండా నిలబడేందుకు ప్రభుత్వ ధాన్యం మిల్లింగ్‌పై ఆధారపడాల్సి వస్తోంది.

**బ్యాంకు గ్యారంటీల కండిషన్ మరింత బారం..**

..ప్రతి మిల్లర్ సివిల్ సప్లై శాఖకు బియ్యం ఇచ్చే ముందు బ్యాంకు గ్యారంటీ సమర్పించాల్సి ఉంటుంది. పాత బకాయిలు క్లియర్ కాకపోవడంతో బ్యాంకులు కొత్త గ్యారంటీలు ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నాయి. ఫలితంగా పాత మిల్లర్లు కూడా కొత్త సీజన్‌లో పాల్గొనలేకపోతున్నారు.

. .

**మిల్లర్ల ఆవేదన.**

..మేము రైతుల ధాన్యం మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సకాలంలో బియ్యం ఇస్తున్నాం. కానీ ప్రభుత్వం మాకు చెల్లింపులు ఆలస్యం చేస్తే, మా యూనిట్లు ఎలా నడుస్తాయని యాదాద్రి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రశ్నించారు. గతి రబీ సీజన్ లో సుమారుగా 48 లక్షల ఖాళీ గన్ని బస్తాలను తిరిగి సివిల్ సప్లై శాఖకు అప్పగించడం జరిగిందని, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 24 లక్షల ఖాళీ బస్తాలను తిరిగి అప్పగించడం జరిగిందని మిల్లర్ల సంఘం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.ఇది ఇలా ఉంటేఉమ్మడి జిల్లాలో 360కు పైగా మిల్లులు ఉన్నాయి. వీటిలోనల్లగొండ జిల్లాలో 190, సూర్యాపేట జిల్లాలో 100, యాదాద్రిభువనగిరి జిల్లాలో 51 మిల్లులు ఉన్నాయి. ఇందులోమిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోనే 90కు పైగా మిల్లులుఉన్నాయి.

**ప్రభుత్వ వాదన మరోలా..**

ధాన్యం కొనుగోళ్లలో కొంతమంది మిల్లర్ల జిమ్మిక్కులను కట్టడి చేసేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందని సివిల్ సప్లై శాఖ అధికారులు పేర్కొంటున్నారు. బ్యాంకు గ్యారంటీ ఇచ్చేమిల్లులకే సీఎంఆర్ కింద ధాన్యం అప్పగించాలని నిర్ణయించమని, ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 మంది రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ లు చెల్లించారని స్పష్టం చేస్తున్నారు. బాయిల్డ్ రైస్మిల్లులైతే రూ.20 లక్షలు, రా రైస్ మిల్లులైతే రూ.10 లక్షలు బ్యాంకు గ్యారంటీసమర్పించాలని, లేదంటే కేటాయించేధాన్యం విలువలో 10 శాతం గ్యారంటీ చూపాలనే నిబంధనల ను ప్రభుత్వం రూపొందించింది.

# ప్రజావాణి కి భారీగా తరలివచ్చిన ప్రజలు

సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశంయాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే లక్ష్య ్యంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈ వారం కూడా ప్రజల రద్దీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారంపై శాఖాధికారులతో సమీక్ష జరిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజాప్రతినిధి వేదికతో భావించి ప్రజలు ఇక్కడకు ఎంతో ఆశతో వస్తున్నారన్నా రు. అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమీక్షి ంచి త్వరగా పరిష్కరించాలని,పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని కలెక్టర్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా భూమి వివాదాలు, రేషన్ కార్డు సవరణలు, గృహనిర్మాణం, వైద్య సదుపాయాలు, గ్రామీణ రహదారుల సమస్యలు వంటి అంశాలు ప్రజావాణిలో ప్రధానంగా ప్రతిధ్వనించాయి.ప్రతి శాఖాధికారి తన పరిధిలో వచ్చిన దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని,తదుపరి వారంలో జరిగే ప్రజావాణిలో ఆ పరిష్కార స్థితిని సమీక్షి స్తాని ఆయన హెచ్చరించారు.


# వైభవంగా పార్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్టత్యేక పూజలు నిర్వహించిన నాయకులు



*బీబీనగర్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతనమైన పవిత్ర పుణ్యక్షేత్రమైన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం వేద పండితులు శ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, శ్రీ ఎస్. శ్రీమన్నారాయణ చార్యులు, శ్రీ జై శ్రీరామ్ లు పార్వతి అమ్మవారు విగ్రహాన్ని పు:న ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలి హరణం, పూర్ణాహుతి, నేత్రు నీలన్మము, కలశ ఉద్వాసన అనంతరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారి విగ్రహం పాటు గణపతి స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, వీరభద్ర, నంది, సింహం, బలిపీఠం ప్రతిష్టను నిర్వహించారు. కుంభాభిషేకం అనంతరం ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పట్నం మైపాల్ గౌడ్, చెక్కిళ్ల వెంకటకృష్ణ గౌడ్, యాంజాల కృష్ణ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి,ఈవో రుద్ర వెంకటేశం మాజీ చైర్మన్ దండెం అనిత ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, విగ్రహ దాతలు తంతరపల్లి సులోచన రామచందర్ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్, ప్రతిష్టా దాతలు అర్చన హృదయ కుమార్ రెడ్డి, సరిత అగర్వాల్ పంకజ్ అగర్వాల్, రమ్యా రెడ్డి, అభిలాష్ రెడ్డి, రాజ్యలక్ష్మి ్మ వేణుగోపాల్, సహాయ కమిషనర్ కె భాస్కర్, ధర్మకర్తలు కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, భాస్కర్ రెడ్డి నాయకులు ఆల్వ మోహన్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, మంచాల రవికుమార్, చింతల సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జక్కి నగేష్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మీసాల నర్సింహ్మా, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంగల ప్రతాపరెడ్డి,వెంగల భాస్కర్ రెడ్డి, స్వామి రెడ్డి, కందాడి భూపాల్ రెడ్డి, గాండ్ల రమేష్, వెంగల భాస్కర్ రెడ్డి, మూలస్వామి, మునిగళ్ళ మధు, పచ్చిమట్ల వంశీ గౌడ్, ఆకుల ప్రవీణ్ కుమార్, వెంగల భాను ఆకుల, సాయి, భాను మధు ప్రకాష్ రెడ్డి, కందాడి వెంకట్ రామ్ రెడ్డి, చెవుల పద్మా రెడ్డి దండెం జహంగీర్, బాధిని ఆంజనేయులు, మునిగళ్ళ కృష్ణ మునిగళ్ళ ప్రసాద్ తదితరులు ఉన్నారు.భట్టుగూడెం గ్రామంలో...మండల పరిధిలోని భట్టు గూడెం గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కాటపల్లి భవాని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శివలింగ ప్రతిష్టాపన లో భాగంగా సోమవారం యంత్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివలింగం, గణపతి, నంది, జంట నాగుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని చూడముచ్చటగా నిర్వహించారు. అనంతరం బలిహరణం పూర్ణాహుతి మంగళహారతి కార్యక్రమాన్ని వేద పండితులు విజయకుమార్ శర్మ, శ్రీనివాస్ శర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు శ్రీరామ నర్సింహ్మా, గంగాదేవి జంగయ్య, ఆర్. నివాస్ రెడ్డి, రాములు, ఆలయ సిబ్బంది యశోద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



# గీతపనివారల సమస్యలను పరిష్కరించాలి

*రామన్నపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా గీతపనివారల సమస్యలను పరిష్కరించాలని గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం భువనగిరిలో జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు మండల గీతపనివారల సంఘం మండల కమిటీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గీతా పనివారలకు 13 కోట్ల ఎక్స్రేషియాలను వృత్తిరిత్యా 50 ఏళ్ల నిండిన వారికి పింఛన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల భూమిని గీత సొసైటీలకు ఇవ్వాలని, ఇంకా అనేక రకాలైన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీతపనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సంఘం సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, ఎర్ర నర్సింహ్మా, వీరమళ్ళ ముత్తయ్య, గంగాపురం సైదులు, కూనూరు నర్సింహ్మా, భూపతి నర్సింహ్మా, బత్తుల సత్తయ్య,నోముల వెంకటేష్, చెరుకు శివరాజ్, ఎర్ర బిక్షపతి, ఎర్ర సత్తయ్య, గంగాపురం యాదగిరి, గిరుకల ఢిల్లిబాబు, వీరమల్ల శేఖర్, గోపగోని గోపాల్, నోముల గోపాల్, చెరుకు లక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

: తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అందెశ్రీ అకాల మరణం తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్ర విషాదంలో ముంచేసిందని, తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' రచించి ఆయన చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన రచించిన అనేక గేయాలు ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యాన్ని నింపాయన్నారు.మన గీతం జయకేతనమై ఎగురాలనే ఆయన గీతం ప్రజా ఉద్యమానికి నాంది పలికిందన్నారు.రచయితగా, ఉద్యమకారుడిగా తెలంగాణ ఆవిర్భావానికి అందెశ్రీ చేసిన కృషి అపారమనితెలిపారు.అందెశ్రీ కుటుంబంతో తనకు ఆత్మీయ సంబంధం ఉందని గుర్తుచేసుకున్నారు.ఇటీవలి మే నెలలో ఆయన చిన్న కూతురు హర్షిత నిశ్చితార్థ వేడుకలో పాల్గొని మాతో రెండు గంటలపాటు మమేకమయ్యారు. గత 7వ తేదీన జరిగిన ఆమె వివాహ వేడుకలోనూ గంటసేపు నిలబడి ఆశీర్వదించారు. నన్ను తమ్ముడు అని పిలుస్తూ ఆప్యాయత చూపిన ఆయన ఇక లేరన్న వార్త కలచివేసిందన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.



# యువత చెడు మార్గంలో పయనించవద్దు

*మిర్యాలగూడ, నవంబర్ 10. ప్రభాతవార్త:*

దేశ భవితకు మార్గ నిర్దేశకులుగా పనిచేసే యువత అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనద్దని షీ టీం ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. సోమవారం స్థానిక శాస్త్ర ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు సిఐ కరుణాకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు సూచనలతో షీ టీం కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు, యువతులు, చిన్నారుల నుండి వృద్ధుల వరకు సమాజం లో ఆకతాయిలతోఎదుర్కొంటున్న పలు సమస్యలు షీటీం తో వాటి పరిష్కారంతో పాటు సైబర్ నేరాలు, వాట్సప్ లాంటి అనవసర సామాజిక మాధ్యమాల ద్వారా యువత చెడు మార్గంలో పైనుంచి జీవితాలను చిన్నా భిన్నం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా, అంతర్జాల బెట్టింగులు, అనవసరమైన విలాసాలకు అలవాటు పడి ఈజీ మని వైపు ఆలోచించకుండా



యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కాల్ వినియోగం మహిళలను యువతులను వేధించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి షీ టీం ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఎస్ జి రవీందర్ అధ్యాపక బృందం తదితరులున్నారు.

# జడ్జీలకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు

*మిర్యాలగూడ నవంబర్ 10 ప్రభాతవార్త*

పదోన్నతి బదిలీలపై వెళ్తున్న మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ లకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు, బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి అరుణ్ తేజ్, పలువురు న్యాయవాదులు, సమర్థవంతంగా న్యాయమూర్తులు నిర్వహించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ బేంచ్ అండ్ బార్ సమన్యాయంతో పనిచేసినప్పుడే కక్షి దారులకు సత్వర, సమాన న్యాయం చేయగలమన్నారు. అనంతరం సీనియర్, జూనియర్



మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, సుండి శ్రీనివాస్, గొడ్డటి సాయికుమార్, చీలిమేల పద్మయ్య, కర్ణం లింగయ్య, ఉమాశంకర్, ఆర్.భాస్కర్ నాయుడు, బార్ సభ్యులు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఘనంగా అన్నప్రాసన,అక్షరాభ్యాసం

*.నూతనకల్.. నవంబం ప్రభాతవార్త..*



మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు మంజులత,పద్మ, అంగన్వాడి టీచర్లు రఫియా, ఉమ, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే/ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను తెలుసుకుని పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని పోలీస్ అధికారులకు లకు సూచించడం జరిగింది. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్పి అన్నారు.

# సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సంస్థాన్

*నారాయణపురం, నవంబర్ 10 ప్రభాతవా*



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మంచాల సైదులు అధ్యక్షతన సీపీఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ప్రజా సమస్యలపై పోరాటపటిమను కొనసాగిస్తూ అనేక దశలలో ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాలను, అపయజాలను వీరుల త్యాగాలను, వారు నెరవేర్చిన ఆశయాలను నెమరు వేసుకుంటూ అమరుల త్యాగాల పునాదుల మీద పునీతమైన ఈ ఎర్ర జెండా నీడన పనిచేస్తున్న అనేక శ్రామిక జనావళికి చరిత్ర తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ ఎర్రజెండేనని, నేడు సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలకు దిక్సూచి కమ్యూనిస్టులేనని తెలిపారు. . ఈనెల 19న సిపిఐ 100 వసంతాల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం కు విచ్చేస్తున్న ప్రచార జాతకు అపూర్వ స్వాగతం పలికి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శులు కొప్పు సుధాకర్, కొర్ర శంకర్, గుండు నరసింహ, బద్దుల పెంటయ్య, నాను నాయక్, మోత్యా నాయక్, శ్రీను, మారగోని జంగయ్య, భీమనపల్లి గాలయ్య, మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసుల ఆందోళన

*మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త*



పట్టణం లోని నందిపాడు ప్రధాన రహదారి కి తక్షణ మరమ్మతులు చేపట్టాలని శాంతి నగర్ కాలనీ వాసులు సోమవారం ఆందోళన చేపట్టారు. మిషన్ భగీరథ పనులలో భాగంగా మూడు నెలలు క్రితం రోడ్డు తవ్వి కంకర డస్ట్ నింపారని దీంతో నిత్యం దుమ్ము బూడిద తో రాక పోకలు సాగించడం ఇబ్బందిగా మారిందన్నారు. రాజా రైస్ మిల్ అపార్ట్మెంట్ నుం డి నంది పాడు బైపాస్ వరకు అస్తవ్యస్తంగా మారిన రోడ్డుపై నిత్యం నందిపాడు, ట్యాంక్ తండా, ఐలాపురం గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రాక పోకలు సాగిస్తారని, ప్రజల సౌకర్యం తక్షణమే సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. లేదంటే మున్సిపాలిటీని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, చరణ్, శ్రీను, జానకి, పద్మ, మంజుల,ఝాన్సీ, విజయ, దివ్య, విజయలక్ష్మి ్మ, మాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి తో అధిక దిగుబడి

*మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త*

రైతులు పంట మార్పిడి పద్ధతి పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని దామరచర్ల మండల వ్యవసాయ అధికారి యం. రుష్నేంద్రమని అన్నారు. సోమవారం మండలం పరిధిలో ని తూర్పు తండాలో వరి పొలాల ను సందర్శించిన ఆమె వరిలో కాండం కుళ్ళు, వేరు కుళ్ళు తెగుళ్లు ఉన్నట్లు తెలిపారు. తెగులు నివారణకు ప్రోపికోనజోల్ లేదా టేబుకోనజోల్ కార్బన్డిజం మ్యాన్కోజప్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. జిలుగు జనుము వంటి పచ్చి రొట్ట పంటలు వేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. పార్వతి, అజ్మీర సైదులు నాయక్, రైతులు ధనావత్ నెహ్రూ ,బాల తదితరులు పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి ్మ

*మిర్యాలగూడ, నవంబర్ 10ప్రభాతవార్త*

ఆడపిల్ల అన్న కారణంతో పిండ దశలో గర్భ విచ్చిత్తి చేసి కాల్వలో పడవేసిన దోషులను గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలె బోయిన వరలక్ష్మి ్మ డిమాండ్ చేశారు. పేదరికం, అవగాహన లోపం వల్ల ఇలాంటి అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. అవగాహన, చట్టాలు అమలు ద్వారా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పాలకులు కృషి చేయాలని ఐద్వ తరఫున ఆమె కోరారు.

# అంగన్వాడి విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

*మోతె, నవంబర్ 10 ప్రభాతవార్త.*

.మోతె మండలం పరిధి లోని ఉర్లుగొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లలందరికీ కీర్తిశేషులు పామర్తి పూలమ్మ జ్ఞాపకార్థంగా వారి మనవడు కలగాని ఉపేందర్ అక్షి త మనవరాలు కాసాని జ్యోతి ఉపేందర్ భోజనం ప్లేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయా, పాల్గొన్నారు.



# అమలుకు నోచుకోని బీసీ డిక్లరేషన్

నేరేడుచర్ల నవంబర్ 10 (ప్రభాతవార్త)

బీసీ అభ్యున్నతి కోసం గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో నేటి ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి సరిగ్గా నేటికీ రెండేళ్లు పూర్తయిన అమలుకు నోచుకోలేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విచారణ వ్యక్తం చేశారు, సోమవారం నేరేడుచర్ల లో ప్రధాన కూడలి వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని నిరసన తెలియజేసిన సందర్భంగా మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇచ్చారనిముఖ్యంగా స్థానిక సంస్థల్లో, విద్యలో, ఉద్యోగంలో, ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్



కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీ అమలు కావాలంటే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాల్సి ఉండగా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అందువల్ల అ ఖిలపక్షాలను ప్రధాని వద్దకు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి చొరవ చేయకపోవడం బాధాకరమని అన్నారు , ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందర ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ బీఎస్ పి నియోజకవర్గ కన్వీనర్ అమరారపు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పెద్దపంగ సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి పుల్లారావు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చంద్రయ్య గౌడ్ మురళి సత్యనారాయణ రాంప్రసాద్ ఎర్రమాద సైదులు నామ రవి చిట్టిప్రోలు శ్రీను షేక్ నబులు తదితరులు పాల్గొన్నారు

## కళాకారుడు వెంకటేశ్వర్లు కు సన్మానం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :

నల్లగొండ జిల్లా కేంద్రం లోని యుటిఎఫ్ భవనము లో జరిగిన ఉమ్మడి నల్ల గొండ జిల్లా స్థాయి తెలంగాణ సాయుధ పోరాట పటిమ పాటల పోటీలలో పాల్గొ ని మొదటి బహుమతి సాధించి న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీని యర్ రంగస్థలం కళాకారులు గోపనబోయిన వెంకటేశ్వర్లు ను స్థానిక కనకదుర్గ దేవాలయము లో శ్రీ అన్నమ య్య భజన మండలి స్పందన నాట్య కళా మండలి ల ఆధ్వ ర్యం లో శాలువా, పూలమాల తో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా స్పందన నాట్య కళా మండలి అధ్యక్షులు కొట్టు బాబు ధనలక్ష్మి దంపతులు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో జరిగిన పాటల పోటీలలో వెంకటేశ్వర్లు ప్రథమ బహుమతి గెలుచుకోవటం అభినందనీయమన్నారు. మరు గున పడుతున్న ప్రజా కళలతో రాణిస్తున్న కళాకారులను ప్రభు



త్వం, సమాజం లోని కళాభిమా నులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్న మయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండ య్య అనంతలక్ష్మి దంపతులు చప్పిడి బిక్షం, ఆకుల రాము, రజిని, కొట్టు అరుణ, పుష్ప సుబ్బమ్మ భజన, రంగస్థలం కళాకారులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ధూళిపాల

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :

జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సోమవారం హైదరాబాదు లోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా బీసీల మొత్తం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో బీసీల ఐక్యత కోసం కృషి చేయాలని,



బీసీ హక్కుల ఉద్యమంలో సూర్యాపేట జిల్లా మొదట నిలబడాలని పోరాడాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడిగా నియమించబడిన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నియమించి న జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బిసి కమిటీలు ఏర్పాటు చేసి మండల గ్రామ స్థాయిలలో బీసీల ఐక్యతకు తన శక్తి మేర కృషి చేస్తానన్నారు. బి సి జిల్లా కమిటీ లో అన్ని కులాలకు ప్రాధాన్యత నిస్తూ కమిటీ నిర్మాణం చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్య దర్శి ర్యాగ అరుణ్ కుమార్, జాతీ య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తుల సందడి ఆధ్యాత్మిక శోభతో పరవశించిన ఆలయాలు

... నేరేడుచర్ల నవంబర్ 10 (ప్రభాతవార్త)

పరమశివుడికి అత్యంతప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో సోమవారం ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు పరవశించిపోయాయి, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయము, శ్రీ విజయ దుర్గా ఆలయంలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో కార్తీక శోభ సంతరించుకుంది. మహా రుద్రాభిషేకాలు, సామూహిక సత్య నారాయణ స్వామి సత్య వ్రతాలు తదితర కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయాలు కిటకిటలాడాయి. ఓం నమశ్శివాయ... శంభో శంకర, శివోహం... శివోహం.. నామస్మరణలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. శ్రీ విజయ దుర్గ ఆలయంలో పుట్ట మట్టితో ప్రత్యేకంగా తయారుచేసిన శివలింగానికి ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు మహన్యాస ఏకవార రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు సతీ సమేతంగా ఆవుపాలు, పంచదార తదితర పంచామృతాలతో మట్టి శివలింగానికి స్వహస్తాలతో అభిషేకం



చేసితన్మయత్వంపొందారు. శివాలయంలో ఆలయ పూజారి ఉగ్గడంది శివప్రసాద శర్మ ఆలయంలోని మూల విరాట్ కు మహా రుద్రాభిషేకం చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలోని మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు, మహిళలు తెల్లవారుజాము నుండే ఆలయాల ప్రాంగణాలలో కార్తీక దీపాలు వెలిగించడం తో ఆలయాలు కార్తీకదీపవెలుగులతోనిండిపోయాయిఆయా పూజ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి ఎస్ఐ రవీందర్, ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామ కోటేశ్వర రావు, కొణతం చిన వెంకటరెడ్డి



నాగండ్ల శ్రీధర్, కొణతం కృష్ణారెడ్డి, అరె కృష్ణారెడ్డి, తాళ్ళ సురేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి ,కర్రీ సూర్యనారాయణ రెడ్డి, కట్టా గణేష్ రెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి , నాగండ్ల వెంకటేశ్వరరావు, ఆకారపు వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య, ఇనపాల పిచ్చిరెడ్డి, యారవ సురేష్, వేణుగోపాల్ రెడ్డి, వేమిరెడ్డి శంకర్ రెడ్డి, చెరుకుపల్లి కిషోర్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కంది బండ శ్రీనివాసరావు, తాళ్ళ రవీందర్ రెడ్డి, కట్టా లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నేడు కోదండ రామాలయం లో లక్ష పుష్ప యాగం

నేరేడుచర్ల నవంబర్ 10 (ప్రభాత వార్త)



పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో గల శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 11న లక్ష పుష్పయాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి , ఆలయ ధర్మకర్త రాచకొండ రామచందర్ రావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలోఉదయం 7 గంటలకు గోపూజ అనంతరం స్వామి వారిని పల్లకి మీద కళ్యాణం మండపంలోకి తీసుకురావడం, విశ్వక్సే నారాధన, పుణ్యాహం, చతుర్థ కళశావన, అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం లతో పాటు 14 రకాల పుష్పాలతో పుష్పయాగము, చక్రస్నానం లతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు ప్రసాదాలు స్వీకరించి కోదండరాముడి ఆశీస్సులు పొందాలని కోరారు అయ్య

## ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



నేరేడు చర్ల నవంబర్10 (ప్రభాతవా

ఈనెల 16న కోదాడ లో జరిగే ప్రగతమహిళా సంఘం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు చందన బోయిన లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం నేరేడుచర్లలో శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ఫాసిస్ట్ మతోన్మాద మనువాద పాలకులు అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాల వలన మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మహిళలపై అత్యాచారాలు హత్యలు చోటు చేసుకోవడం నిత్య కృత్యమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల లో మహిళల పాత్ర, శ్రామిక మహిళల విముక్తి కోసం అవలంబించాల్సి న విధానాలపై అవగాహన కల్పించడం కోసం నిర్వహించే జిల్లా రాజకీయ శిక్షణా తరగతులలో మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రేష్మ, వేమునూరు పావనిస సటు నాగేంద్ర సిరికొండ శ్యామల పుల్లమ్మ బుచ్చమ్మ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం.

.హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 10 ,(ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని లక్కవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చవగాని సైదులు అన్నారు. మండల పరిధిలో ని లక్కవరం గ్రామానికి చెందిన తుమ్మల నరేందర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్నడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. లక్ష 75 వేలు మంజూరయ్యాయి. సోమవారం పట్టణంలోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నరేందర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లక్కవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొలనుపాక సోమేశ్వరాలయంలో మహా ప్రదక్షిణ

*ఆలేరు, నవంబర్ 10 ప్రభాతవార్త,*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రాచీన శ్రీ చండికాంబ సమేత సోమేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం మహా ప్రదక్షి ణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ పీఠాధిపతి శ్రీ శివానంద స్వామి పాల్గొని భక్తులతో కలిసి ప్రదక్షి ణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనంతో పుణ్యఫలం పొందారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ శివానంద స్వామి మాట్లాడుతూ. భారత దేశంలోని పంచ పీఠాలలో మొదటి పీఠం, ఆదిగురువు రేణుకాచార్యులు అవతరించిన పుణ్యభూమి కొలనుపాక అని



పేర్కొన్నారు. పంచ పీఠాలలో నాలుగు పీఠాలలో విశిష్టమైన సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, పీఠాధిపతి లేక కొలనుపాక పీఠం రోజురోజుకీ నిరక్ష్యాన్లికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రంలో ఉండవలసిన పీఠాధిపతి కర్ణాటకలోని రంబాపురీలో నివసించడం సరికాదని వ్యాఖ్యానించారు. భక్తులతో కిటకిటలాడవలసిన ఈ ఆలయం ఇప్పుడు ఈగలు, దోమలతో నిండిపోయిందని, నిత్య పూజలు, కైంకర్యాలు సక్రమంగా జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయంపై జెండా ఎగరేయడమే కాదు, దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని పీఠాధిపతికి సూచించారు. కాకతీయులు, చాళుక్యులు దేవాలయానికి విరాళంగా ఇచ్చిన వేల ఎకరాల దేవాదాయ భూములు క్రమంగా కబ్జాకు గురవుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమం లో మామిడాల అంజయ్య, గంగుల శ్రీనివాస్, అరె మల్లేశం, పాపకారి మాధవ రెడ్డి, మోత్కూర్ అయిలయ్య, భీమగాని సంతోష్, వీరాస్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ ఓ వెంకట్రావ్ తనిఖీలు

*.యాదగిరిగుట్ట, నవంబర్ 10, ప్రభాతవార్త:*

యాదాద్రి లక్ష్మి ్మ నర్సింహ స్వామి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి వివిధ విభాగలను తనిఖీ చేసారు. అందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కొనసాగుతున్న వివిధ కా ర్య క్ర మా ల ు , సే వ ల న ు సమీక్షి ంచారు. అలాగే ప్రోటోకాల్ విభాగంలో తనిఖీ నిర్వహించి, ప్రోటోకాల్ వ్యక్తులకు అందజేస్తున్న సౌకర్యాల విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ సౌకర్యాలు వినియోగించే వ్యక్తుల సంఖ్యను పరిమితం చేయాలని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం, శనివారం భక్తుల కోసం ఉచిత దర్శన పథకం కింద స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్న దృష్ట్యా, వారికి మరింత సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదగిరిగుట్టకు అంబంధ ఆలయం అయినా శివాలయంలో భక్తుల సౌకర్యార్థం గురించి తగు జాగ్రతలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు . అదేవిధంగా శివాలయంలో నూతనముగా ప్రసాద విథరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ సోమవారం శివాలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఆలయ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగేలా, అలాగే



దేవస్థానం సేవా కార్యక్రమాలకు మరింత దగ్గరగా భాగస్వామ్యం అయ్యేలా అవకాశం కల్పించబడుతుంది. అలాగే ప్రసాదం తయారీ విభాగాన్ని ఈ ఓ సందర్శించారు, ప్రసాదం కు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ప్యాకేజింగ్ మొదలైన అంశాలను సవివరంగా పరిశీలించారు. భక్తులకు అందించే ప్రసాదం రుచికరంగా, నాణ్యతతో, పవిత్రతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం టికెట్ కౌంటర్లను పరిశీలించి, అక్కడి సిబ్బంది పనితీరును పరిశీలించి భక్తులతో మమేకమయ్యారు. భక్తుల అభిప్రాయాలను విన్న తరువాత, టికెట్ జారీ విధానంలో వేగం, సమర్థత పెంచాలని సూచించారు. కియోస్క్ యంత్రాల పనితీరును కూడా ఈ ఓ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులతో మాట్లాడగా, ఇట్టి కియోస్క్ వాడకం వల్ల క్యూలైన్లలో వేచివుండే సమయం గణనీయంగా తగ్గిందని, త్వరగా సేవలు అందుతున్నాయని భక్తులు సంతృప్తిని



వ్యక్తపరిచారు. ఈ రోజు పాతగుట్ట ఆలయాన్ని సందర్శించి, అక్కడి నిర్మాణాలు, భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పైకప్పు మరమ్మత్తులు, చిన్నపాటి పనులు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పలు పనులను పాతగుట్ట ఆలయం నందు ప్రారంభించేందుకు ఆమోదం తెలిపారు. 1. కొత్త అధాల మండపం నిర్మాణం. 2. ఆంజనేయ స్వామి ఆలయం పునరుద్ధరణ. 3. గుండం, ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే మెట్ల వద్ద రేలింగులు, షెడ్ ఏర్పాటు. 4. ఆలయ పరిసర ప్రాంతంలో కాంపౌండ్ గోడ, సంబంధిత సౌకర్యాల నిర్మాణం. అలాగే అన్ని విభాగాల అధికారులకు , సిబ్బందికి భక్తసేవలో క్రమశిక్షణ, పరిశుభ్రత, నాణ్యత, సేవా భావంతో పనిచేయాలని సూచిస్తూ, యాదగిరిగుట్ట దేవస్థాన గౌరవం, పవిత్రత, భక్తుల విశ్వాసం నిలబెట్టే దిశగా అన్ని చర్యలు కొనసాగాలని ఆదేశించారు.

## శివాలయంలో స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు.

*యాదగిరిగుట్ట,నవంబర్ 10,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి



అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీ రామలింగేశ్వరుడికి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయంలో ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అ్నలకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారణ చేప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

## మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన



*ఆలేరు, నవంబర్ 10, ప్రభాతవా*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని 1వ వార్డు బస్టాండ్ వెనుక జంగాల కాలనీలో నెల రోజులుగా మంచినీరు రాకపోవడంతో మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వార్డు ప్రజలు ప్రతిరోజు తాగునీటి కోసం తంటాలు పడుతుండగా, పట్టించుకునే నాధుడే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు మహిళ ఎల్లమ్మ మాట్లాడుతూ. నెల రోజులుగా నీళ్లు రాక బాగా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు మాకు కనీస సహాయం చేయడంలేదు. ప్రభుత్వం స్పందించి తక్షణమే నీటిని అందించాలిఅని కోరారు. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజా ప్రతినిధులను తీవ్రంగా విమర్శిస్తూ ఎన్నికలప్పుడు మాకు హామీలు ఇస్తారు కానీ ఇలాంటి సమయంలో ఎవరూ కనిపించడం లేదు. మా సమస్యలు వినిపించే నాయకుడు ఎవరూ లేరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలన్న జోక్యం చేసుకుని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో స్వప్న, బాలమణి, సత్తెమ్మ, లచ్చమ్మ, రమ్య, మంజుల, మంగమ్మ, రజిత, అనిత, చెండెమ్మ, విజయలక్షి ్మ, రాజిరెడ్డి, చంద్రమోళి గౌడ్, నరసయ్య, కిష్టయ్య, విశ్వనాథం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## వక్ఫ్ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని వినతి

*. రాజాపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :*

రాజపేట మండలం పారుపల్లి గ్రామం లోని సర్వే నెంబర్ 184 లోని వక్ఫ్ భూమిని కబ్జా కు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు గ్రీవెన్స్ డే లో సోమవారం కోరారు. భూమి మొత్తం సర్వే చేసి, హద్దురాళ్ల నిర్ణయించాలని కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అక్బర్ పాషా, మహమ్మద్ అస్గర్ పాషా పాల్గొన్నారు

## అందేశ్రీ మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసింది

*రాజాపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర గీతం ˇజయ జయహే తెలంగాణ" సృష్టికర్త, ప్రముఖ కవి, రచయిత అందేశ్రీ మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించిన ఆయన గీతాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

## అందెశ్రీ పార్థవ దేహానికి మోత్కూపల్లి నివాళి

*రాజాపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:*



లాలాపేట మున్సిపల్ స్టేడియంలో దివ్వగగత కవి అందెశ్రీ పార్థివ దేహానికి మోత్కుపల్లి నవీన్ కుమార్ సోమవారం నివాళులు అర్పించారు. తెలంగాణ సాహితి శిఖరం, ప్రజ కవి అందెశ్రీ గారి సేవలు, రచనలు,. పాటలు తెలంగాణ చరిత్రలో చిరాస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, సాహిత్యానికితీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## సాదాబైనామ దరఖాస్తుదారులకు నోటీసులు జారీ



*మోటకొండూర్, నవంబర్ 10, ప్రభాతవార్త:*

ో సాదా బై నామ దరఖాస్తుదారులకు 2020 సంవత్సరంలో మీసేవ ద్వారా అప్లికేషన్ పెట్టిన రైతులకు మండలంలోని వివిధ గ్రామాల రెవెన్యూ పరిధిలో జి పి ఓలు నోటీసులు అందజేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం సుమారు 600 పై చిలుకు దరఖాస్తులు అందినట్లు సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగదివ్య తెలిపారు.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో జిపిఓలు ఆయా రెవెన్యూ గ్రామాల వారీగా సాదా బైనామా దరఖాస్తు చేసుకున్న రైతులకు నోటీసు అందజేసి ఫీల్డ్ కు రెవెన్యూ అధికారులు వెళ్లి విచారణ చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.

## కార్తీక మాసంలో అధికంగా మొక్కు కళ్యాణాలు

*యాదగిరిగుట్ట, నవంబర్ 10, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రంలో కార్తీక మాసంలో మొక్కు కళ్యాణాలు అధిక సంఖ్యలో పుణ్య దంపతులు చేపట్టారు. సోమవారం కూడా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి మొక్కు కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారు.. శ్రీ స్వామివారి దేవస్థానానికి 29 లక్షల 80 వేల 271 రూపాయిలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్

*సూర్యాపేట టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త:*

వినియోగదారుల మన్నలను పొందాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, అన్నారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ శ్రీ గ్రాండ్ ఎదురుగా నిర్వహకులు ఎల్గూరి సూరి గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన హైదరాబాది అమృతుల్య ఛాయ్ కేఫ్ ను సోమవారం ఎల్గూరి వెంకన్న పద్మలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ తరహాలో వివిధ పెద్ద నగరాలకు ధీటుగా హైదరాబాద్ సిటీ తరహాలో సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రసిద్ధి బెల్లం చాయ్ బ్రాండ్ శ్రీ హైదరాబాది అమృతుల్య టీ, కాఫీ, స్నాక్స్, నాణ్యమైన పదార్థాలను కష్టమర్లకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కుంట్ల



వేణుగోపాల్, నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి శ్రీనివాస్, మద్దెల యాదగిరి, చెరుకు ప్రసాద్, కుమ్మరి కుంట్ల రాజు, నర్సింగ్ నాగరాజు, ఎల్లుట్ల ఉపేందర్, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు తదితరులు

## ప్రజా కవి "జయ జయహే తెలంగాణ" సృష్టికర్త డాక్టర్ అందెశ్రీకి కళాకారుల నివాళి

*జాజిరెడ్డిగూడెం, నవంబర్ 10 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ జననీ జనకేతనం" సృష్టికర్త, ప్రజా కవి, గాయకులు డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల అర్వపల్లి కేంద్రంలోని కళాకారులు, కవులు, ప్రజాతంత్రవాదులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.డాక్టర్ అందెశ్రీ మరణ వార్త విన్న క్షణమే కళాకారులు కన్నీటితో తడిసి ముద్దయ్యారు. ఆయన తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు, సాహిత్య–సాంస్కృతిక రంగంలో చేసిన కృషి మరువలేనిదని అందరూ అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఆవిర్భావం కొరకు ప్రతి గుండెను "జయ జయహే తెలంగాణ" పాటతో ఉద్యమంలో భాగం చేస్తూ తెలంగాణకు స్ఫూర్తినిచ్చిన అందెశ్రీ గారిని రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం "జయ జయహే తెలంగాణ జననీ జనకేతనం"ను రాష్ట్ర జాతీయ గీతంగా గుర్తించి ఆయనకు గౌరవం ఇచ్చింది.ప్రజా ప్రభుత్వంలో కళాకారుడిగా ఆయన పొందిన గౌరవం ప్రతి కళాకారుడికి గర్వకారణమని



పాల్గొన్న కళాకారులు తెలిపారు. .ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు పూలే అంబేడ్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీర పాపయ్య, మచ్చ నర్సయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు మేడిపల్లి వేణు, చిప్పలపల్లి ఉపేందర్, మామిడాల రాజలింగం, పొన్నం శ్రీను, బరికే శ్రీను, గొడుగు శ్రీను, మురళి యోగి, సైదులు, కనుకు రేణుక, రఘువీరు యాదవ్, బ్యాండ్ శ్రీను, మామిడి పుల్లయ్య, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంతో మేలు

*మోతె, నవంబర్ 10 ప్రభాత వార్త..*

ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలం లోని నామవరం కళాజాత కార్యక్రమ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇందిరా మహిళా శక్తి, మహాలక్ష్మి ్మ వంటి అభివృద్ధి–సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మోనిక, సారధి జిల్లా ప్రధాన



కార్యదర్శి పల్లెల రాము, కళాబృంద సభ్యులు గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, ములకలపల్లి మల్లమ్మ, కుందమల్ల నాగలక్షి ్మ, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

*.నూతనకల్.. నవంబర్ 10 ప్రభాతవార్త..*



కల్లుగీత కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 28 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్ కోరారు. మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదనెమల గ్రామంలో పాల్గొని మాట్లాడుతూ గీతన్నలు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వృత్తి పింఛను 4 వేలకు పెంచి ఇవ్వాలని,ఎక్స్ గ్రేషియా10లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలని, 569 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రతి సొసైటీ సభ్యులకి కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలని,ప్రతిజిల్లా కేంద్రంలో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,గీత ఫెడరేషన్ కి 5000 కోట్లు బడ్జెట్ కేటాయించి గీతా కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని,కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించి గీత వృత్తిని ఆధునికరించి గీత వృత్తిని రక్షి ంచాలని,ప్రతి గీత కార్మికునికి బైకులు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేజీ కేస్ అధ్యక్షులు మొగుల్ల ఉప్పలయ్య,పెదనెమిల సొసైటీ అధ్యక్షులు గుండ గాని రమేష్,బాషినపెల్లి మల్లయ్య, గడ్డమీది వెంకటేశం,గుర్రం వెంకన్న,బాషినపెల్లి వెంకన్న, రమేష్,గోడిశాల సాయిలు, మొలుగూరి వెంకన్న,దూసరి అబ్బయ్య,తొణుకునూరు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 44 దరఖాస్తులు స్వీకరణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం 17 రాగానే కాంటా వేసి లారీల ద్వారా మిల్లులకు ఎగుమతి చేయాలని అలాగే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రతి కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చే దరఖాస్తుల కొరకు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసుకొని ప్రతి దరఖాస్తును నమోదు చేయాలని అలాగే దరఖాస్తు యొక్క స్టేటస్ ని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,డి పి ఓ యాదగిరి, డి ఇ ఓ అశోక్, సి పీ ఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్, నరసింహారావు, దయానందరాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ప్రారంభం

*సూర్యాపేట టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త:*



విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల తో కూడిన డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ఉపయోగించడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ నిర్వాహకులు గుగులోతు మల్సూర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ ఎదురుగా శ్రీ ఆంజనేయ డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ నూతన దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోగ నిరోధక శక్తి పెంచుకోవడానికి, రక్తహీనత లేకుండా గుండెను మెరుగుపరిచేలా, బరువును నియంత్రించడానికి డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ దోహదపడతాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ తొమ్మిది రకాల డ్రైఫ్రూట్స్ 999 రూపాయలకే లభిస్తాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలు, రవాణా పనులను పరిశీలించిన తహసీల్దార్ శ్రీకాంత్

*జాజిరెడ్డి గూడెం, నవంబర్ 10 (ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు.మొదటగా జాజిరెడ్డిగూడెంలోని ఎం.ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన తహసీల్దార్, ఇప్పటివరకు 7 లారీలు రైస్ మిల్లులకు రవాణా చేయబడ్డాయని, ప్రస్తుతం 500 బస్తాలు తూకం చేయబడి రవాణా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.తరువాత ఐ.కె.పీ. జాజిరెడ్డిగూడెం–II కేంద్రంను పరిశీలించి, ఇప్పటివరకు మొత్తం 1230 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు పూర్తయిందని, ప్రస్తుతం ఒక లారీ రవాణాకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు మరియు రవాణా చర్యలను స్వయంగా పరిశీలించిన తహసీల్దార్ శ్రీకాంత్, పనులు సజావుగా మరియు పారదర్శకంగా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు.

## ఆలయాలలో కార్తీక పూజలు

*నూతనకల్.. నవంబర్ 10 ప్రభాతవార్త.*



.కార్తిక మాసం ను పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయం,పెదనెమిల శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వేకువజామున ఆలయానికి చేరుకొని ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తుల శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆలయ పూజారి శ్రీరామ్ శర్మ స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# పంచాయతీ సెక్రటరీలకు సర్వీస్ ఎఫెక్ట్ ఉత్తర్వుల పంపిణీ

*యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):*

యాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీ సిబ్బందికి చరిత్రాత్మకమైన రోజు. గ్రామీణ పరిపాలనకు వెన్నెముకలుగా నిలుస్తున్న పంచాయతీ సెక్రటరీలకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ ఎఫెక్ట్ డేట్ ఉత్తర్వులు సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందుకున్నారు.జిల్లాలోని మొత్తం 277 మంది సెక్రటరీలు ఈ లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి పంచాయతీ సిబ్బంది, ఫోరం ప్రతినిధులు గన గాని శశికాంత్ గౌడ్ పాల్గొన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో ప్రాథమిక భూమిక పోషిస్తున్నారు. ఫోరం ప్రతినిధులు కలెక్టర్ గారికి శాలువా కప్పి సత్కారం చేశారు. పనితీరు ఆధారంగా అభినందన సర్టిఫికెట్లు, ఉత్తమ పంచాయతీ అవార్డులు అందించే ప్రణాళికను కూడా జిల్లా పంచాయతీ కార్యాలయం రూపొందిస్తోంది.

# సబ్‌స్టేషన్ నిర్మాణంపై బీజేపీ నేతల మండల కేంద్రంలో నిరసన

*గుండాల, నవంబర్ 10ప్రభాతవార్త :*

గుండాల మండలం సీతారాంపురంమరిపడిగ క్రాస్ రోడ్ కూడలి వద్ద ప్రతిపాదించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం ఆలస్యమవుతుండటంపై భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలోనే సబ్‌స్టేషన్‌కు భూమి కూడా గుర్తింపు పొందినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం పట్ల వారు నిరసన తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పట్టించుకోకపోవడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సబ్‌స్టేషన్‌ను తక్షణమే నిర్మించాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఇంతకుముందు ఈ ప్రాంతం జనగామ జిల్లాకు చెందినప్పుడు సుమారు 20 మంది రైతులు ఒక్కొక్కరు 10వేల చొప్పున



మొత్తం రూ.2 లక్షల రూపాయలను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించినప్పటికీ, యాదాద్రిభువనగిరి జిల్లాలో విలీనం అయిన తర్వాత ఆ మొత్తాలు రైతులకు తిరిగి రాలేదని నేతలు తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక ఎలక్ట్రికల్ ఏఈ కి బీజేపీ నేతలు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోకు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రగొల్ల నరసింహ, ఎలిమినేటి ఎల్లయ్య, కంచర్ల నవీన్ రెడ్డి, బండి యాదగిరి, సూర గళ్ళ నాగరాజు, లగ్గాని యాదగిరి పాల్గొన్నారు

# నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని ధర్నా

*గుండాల, నవంబర్ 10 ప్రభాతవార్త :*

మేకలకు ఉచితంగా నట్టల మందులు తాగించాలంటూ, జీవాలకు మండల పశువైద్య కేంద్రాల్లో ఉచిత వైద్యం అందించాలంటూ గ్రామీణ పశుసంరక్షకుల సంఘం ఆధ్వర్యంలో గుండాల తహశీల్దారు కార్యాలయం ఎదుట గొర్రెల కాపరులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భం గా జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరక్ష ్యం వహించడంతో పశుసంరక్షకులు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో వేల రూపాయలు వెచ్చించి మందులు కొనుగోలు చేయాల్సి వస్తోందని, కొన్ని షాపులు నాసిరకం మందులు విక్రయించడం వల్ల జీవాలు నట్టల వ్యాధికి గురై ఉత్పత్తి సామర్థ్యం తగ్గి, కాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పటికీ నట్టల మందులు లేవని, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని విమర్శించారు. ఇటీవల కేవలం 30 శాతం గొర్రెలకే బ్లూ టంగ్ వ్యాక్సిన్ వేయడం జరిగిందని, నట్టల మందులు ముందుగా త్రాగించకపోవడంతో వ్యాక్సిన్ ప్రభావం సరిగా చూపడం లేదని చెప్పారు.పశువైద్య నిపుణులు సూచించిన విధంగా, నట్టల మందులు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేయాలని, ఈ విధానం అమలుచేస్తే జీవాలు బలహీనపడకుండా రక్షి ంచవచ్చని వివరించారు.

# రైతులను రైస్ మిల్లు యాజమాన్యాలుమోసం చేస్తున్నాయి

**:బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

*రామన్నపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నను రైస్ మిల్లు యాజమాన్యాలు మోసాలకు పాల్పడుతూ నిలువునా దోచుకుంటున్నాయని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల తొమ్మిదిన మునిపంపుల గ్రామంలో రైతుల ధాన్యం లారీలను నాగారం వాసవి రైస్ మిల్ వద్ద ఖాళీ చేయడానికి వెళ్ళగా రైస్ మిల్లు వారు ఖాళీ చేసుకోకుండా తిప్పి పంపించారని అన్నారు. ఈ విషయంపై ,రైతులు అధికారులకు తెలియజేయగా మండల అగ్రికల్చర్ అధికారులు రైస్ మిల్ వద్దకు వెళ్లి లారీ లోడును దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానికి తెలపగా మిల్లు యజమాని లారీలోని ధాన్యంలో తాలు ఉన్నదని, ముక్కి పోయి ఉన్నదని, దాని వల్ల మా రైస్ మిల్లులకు నష్టం జరుగుతుందని మేము దించుకోమని తెగేసి చెప్పినట్లు ఆయన తెలిపారు. రైతులు దించుకోవాలని రైస్ మిల్లు పై ఒత్తిడి చేయగా రైస్ మిల్లు వారు ఒక్క లారీ ధాన్యం లోడుకు 10 పది క్వింటాళ్లు కట్ చేసుకుని దించుకోవాల్సి వచ్చిందని తెలిపారు దీనితో గ్రామానికి చెందిన



రైతులు బీ.సీ యాదయ్య, కూనూరు లింగస్వామి, గాదె కృష్ణ, పావిరాల నరేష్ ,కంబాలపల్లి కిరణ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని మల్లేశం అన్నారు.కావున వాసవి రైస్ మిల్ యజమానిపై వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి కటింగ్ లేకుండా ఆగి ఉన్న లారీలను వెంటనే దించుకొని రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైస్ మిల్ వద్ద ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ రంగారెడ్డి, ఏసబోయిన భిక్షం, కొసని అంజయ్య, నక్క సత్తయ్య, నల్ల సైదులు ,కరెంకొండ గోవర్ధన్, అక్కెనపల్లి మల్లయ్య, వంగాల సంపత్, గట్టు శేఖర్ ,రేముడాల వెంకన్న, వంగాల బాబు, వంగాల సాయి, మెడబోయిన నరేష్ ,గట్టు బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది

# గీత కార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త*

:గీత కార్మికులకు చెల్లించవలసిన ఎక్స్రేసియా చెల్లించాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీజీ సాయిల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం గీతా కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవనాధారమైన కులవృత్తులలో పేద,వెనుకబడిన వర్గాలకు చెందిన లక్షలాదిమంది తమ జీవన విధానాన్ని కొనసాగిస్తూ పకృతి పానీయమును ప్రజలకు అందిస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలో ప్రమాదవశాత్తు చెట్లపైనుండి పడి మరణించిన, వికలాంగులైన గీత కార్మిక కుటుంబాలకు ఇవ్వాల్సిన 13 కోట్ల బకాయిలను తక్షణమే ప్రభుత్వము విడుదల చేయాలని,గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్సిగేషన్ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని తాత్కాలిక గాయాలైన వారికి రెండు లక్షలకు పెంచాలని,మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ సివిల్స్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధారణ సర్టిఫికెట్ పద్ధతి పునరుద్ధరించాలని, రాష్ట్రములో అన్నిసంఘాల గీత కార్మికులందరికీ సంపూర్ణ సేఫ్టీ కిట్స్ అందించాలని, శాశ్వత లైసెన్సులు అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులతో పాటు సభ్యులకు ఉచితంగా వృత్తి పరికరాలు అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో గీతా పనివారల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోదా శ్రీరాములు,జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య,ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏషాల అశోక్, నాయకులు పుట్ట రమేష్, అన్నెపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి కి భారీగా తరలివచ్చిన ప్రజలుసమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

జిల్లా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే లక్ష ్యంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈ వారం కూడా ప్రజల రద్దీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారంపై శాఖాధికారులతో సమీక్ష జరిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజాప్రతినిధి వేదికతో భావించి ప్రజలు ఇక్కడకు ఎంతో ఆశతో వస్తున్నారన్నా రు. అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమీక్షి ంచి త్వరగా పరిష్కరించాలని,పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని కలెక్టర్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా భూమి వివాదాలు, రేషన్ కార్డు సవరణలు, గృహనిర్మాణం, వైద్య సదుపాయాలు, గ్రామీణ రహదారుల సమస్యలు వంటి అంశాలు ప్రజావాణిలో ప్రధానంగా ప్రతిధ్వనించాయి.ప్రతి శాఖాధికారి తన పరిధిలో వచ్చిన దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని,తదుపరి వారంలో జరిగే ప్రజావాణిలో ఆ పరిష్కార స్థితిని సమీక్షి స్తాని ఆయన హెచ్చరించారు.

# పశువైద్య శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గుండాల, నవంబర్ 10 (ప్రభాత వార్త*



)ప్రతి రైతు తన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ సూచించారు.గుండాల మండలంలోని రామారం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని డాక్టర్ యాకుబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పశువుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు ఈ ఉచిత టీకా కార్యక్రమాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని,పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతు ఆదాయం నిలకడగా ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా రామారం గ్రామ పరిధిలో 159 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ పాల సెంటర్ చైర్మన్ అండెం రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రులు వంగూరి గోవింద్, కిష్టయ్య, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోకుదెబ్బ జిల్లా నాయకుల నియామకం

## - జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 10(ప్రభాత వార్త)*

గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి నాయకుల నియామక కార్యక్రమం మరియు ఆత్మీయ సన్మానం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన బోయపల్లి రవీందర్ గౌడ్‌ను జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (వర్కింగ్ ప్రెసిడెంట్), అలాగే ఆత్మకూర్ మండలం గట్టికల్ గ్రామానికి చెందిన గిలకత్తుల ప్రవీణ్ కుమార్ గౌడ్‌ను జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా నియమించారు.ఈ నియామకాలను రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌడ్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ సంయుక్తంగా ప్రకటించారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మోకుదెబ్బ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల లక్ష్మణ్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలు, పూలమాలలతో ఆత్మీయంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు గిలకత్తుల శివకుమార్ గౌడ్, జె. వెంకన్న గౌడ్, టి. ప్రవీణ్ కుమార్ గౌడ్, ఎం. లక్ష్మీ నర్సయ్య గౌడ్, ఎం. మధుసూదన్ గౌడ్, నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 10(ప్రభాతవార్త)*



కార్తీక మాస వేడుకలలో భాగంగా శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లు రాజ్యలక్ష్మీ, గోదాదేవిలకు పసుపు, కుంకుమలు, వడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, సాంప్రదాయ వేషధారణలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రాజేందర్ రెడ్డి, అర్చకులు మరియు గ్రామ మహిళలు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.అర్చకులు కార్తీక మాస పూజా మహిమను వివరిస్తూ, స్త్రీ శక్తి, భక్తి ప్రాధాన్యాన్ని వివరించారు. ఆలయ పరిసరాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

# సిపిఐ బస్సు జాతను జయప్రదం చేయాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్

*చౌటుప్పల్, నవంబర్ 10(ప్రభాత వార్త)*



100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బస్సు జాతను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ జాతాలలో రెండవ విడత బస్ జాత ఎమ్మెల్సీ సత్యం ఆధ్వర్యంలో 15 వ తేదీన గద్వాలలో ప్రారంభమై 19వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి జాత రావడం జరుగుతుందని, ఈ జాతకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన సిపిఐ పార్టీ ఈ దేశంలో ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందని, అట్టడుగు వర్గాల ప్రజల తరఫున దోపిడి, పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాలకు ప్రజలు, శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరు వెంకటేష్, ఎల్లంకి మహేష్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, రోషగాని అంజయ్య, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, రొండి నర్సింహ, కడవేరు కౌసల్య, కుంటి పాపయ్య, బోయిని యాదయ్య పాల్గొన్నారు.

# పురాతన శివలింగం ప్రత్యక్షం



*తిరుమలగిరి నవంబర్ 10 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని అనంతారం గ్రామంలో 11వ శతాబ్దం కాకతీయ కాలం నాటి జీర్ణమైన సోమసూత్ర శివలింగం బయటపడ్డాయి కార్తీక మాసంలో అనంతారం గ్రామం లో శివలింగానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు కొంపెల్లి నరసింహులు గౌడ్, శంకర్ గౌడ్ సైదులు పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

*చౌటుప్పల్, నవంబర్ 10 (ప్రభాత వార్త)*



సహాయ నిధి పేద కుటుంబాలకు వరప్రసాదమని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలోని ఏడుగురికి మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.3,90,500 ల చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్కారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చైర్మన్ వెంకటయ్య అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, పాక చిరంజీవి యాదవ్, ఎస్.కె జానీబాబు, తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు, పెద్దగోని రమేష్ గౌడ్, మలిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

*.నూతనకల్.. నవంబర్ 10 ప్రభాతవార్త.*



.నూతనకల్ గ్రామ రజక సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరమల్ల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా వీరమల్ల యాదగిరి ,ప్రధాన కార్యదర్శి గా మైలారపు శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రజక సంక్షేమ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల మల్లయ్య,విశ్వనాథం,శ్రీను, నలుగూరి వంశీ,సంఘం గణేష్, నెల్లుట్ల రాము,వీరమల్ల వెంకటేష్, భాను,ఒరుగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలు పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త)గొర్రెలు,*



మేకలు పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకలు పెంపకం దారుల సంఘం (జీఎంపిఎస్) ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పశువుల దావఖాన ముందు ధర్నా చేశారు. జీవాలకు గత రెండున్నర సంవత్సరాల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడంతో జీవాలు అభివృద్ధి చెందక పెంపకం దారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే గొర్రెల, జీవాలకు నట్టల మందు వ్యాక్సినేషన్ అందించాలని, మండల వద్దనే వైద్యం చేయాలని కోరుతూ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగోని బాలరాజు, నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, బాలం పవన్, బెదద ప్రకాష్, బొంత వెంకటేశం, పర్ని శ్రీనురెడ్డి, అరిగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అజరామరుడు. ప్రజా కవి.. అందెశ్రీ..

*తుంగతుర్తి. నవంబర్ 10. ప్రభాతవార్త.*



కెసిఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధనలో అవిరళ కృషి చేసిన తెలంగాణ ఉద్యమ వాగ్గేయ కారుడు తెలంగాణ రాష్ట్ర గేయం.. జయ జయహే తెలంగాణ... గేయ రచయిత.. ఇలాంటి ఎన్నో పోరాట. ఉద్యమ గేయాలను రచించి ప్రజలను పోరాటానికి సిద్ధం చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి. సాహితీ. కళా. సాంస్కృతిక రంగానికి కుటుంబానికి తీరని లోటని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బాధా తప్త హృదయం తో సంతాపాన్ని తెలియ చేస్తూ ప్రభుత్వం వారి స్మారకార్థం.. స్మృతి ఘాట్ ఏర్పాటు చేయాలనీ కోరారు.

# అందెశ్రీ మరణం పట్ల ప్రగాఢ సంతాపం

*యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాత వార్త):*

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ మరణం పట్ల ఘనమైన సంతాపాన్ని జిల్లా అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, డి.ఆర్.ఓ జయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ కాలంలో ప్రజల్లో చైతన్యం నింపిన గేయ రచయిత అందెశ్రీ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

నిందితుల నుండి రూ. 5 లక్షల బంగారం, 50 వేల నగదు, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం
జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)





బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన ముఠాను సూర్యాపేట జిల్లా అర్వపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 5 లక్షల విలువైన బంగారం 50వేల విలువైన వెండి, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ నరసింహ సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.రాత్రి పూట ఆరుబయట నిద్రిస్తున్న వారిని లక్ష యంగా చేసుకుని గత కొన్ని రోజులుగా సూర్యాపేట, నల్గొండ, జనగామ జిల్లాలో, ఆంధ్రప్రదేశ్ లో కొన్ని జిల్లాలో బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న 4 గురు నిందితులను అర్వపల్లి మండల కేంద్రంలో జిల్లా సిసిఎస్ అర్వపల్లి పోలీసు లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పట్టుబడి చేయడం జరిగినది. సిసిఎస్ ఇన్స్పెక్టర్, నాగారం సీఐ ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగినది. అక్టోబర్ నెల చివరి వారంలో అర్వపల్లి మండలంలో రెండు వరుస దొంగతనం కేసులు నమోదు చేశారు. వీటిపై దర్యాప్తు చేస్తుండగా నమ్మదగిన సమాచారంపై సోమవారం మధ్యాహ్నం సిసిఎస్ పోలీసులు, ఆర్వపల్లి ఆధ్వర్యంలో అర్వపల్లి మండల కేంద్రంలోని జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా వస్తున్న వ్యక్తులను ఆపి విచారించగా నలుగురు వ్యక్తులు ఆంధ్ర ప్రదేశ్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించడం జరిగినది. వీరి వద్ద తనిఖీలు చేయగా రూ.5 లక్షల విలువైన 4.25 తులాల బంగారము, రూ.50 వేల విలువైన వెండి లభించింది, వీరు ప్రయాణిస్తున్న రెండు వాహనాలు , ఉపయోగిస్తున్న నాలుగు మొబైల్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింద ని ఎస్పీ తెలిపారు. విచారించగా గత నెలలో అర్వపల్లి, నాగారం, తుంగతుర్తి,శాలిగౌరారం పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రిపూట దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు .అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మరో మూడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. రాత్రిపూట తలుపులు తీసిన నిద్రిస్తున్న ఇంట్లో, ఆరు బయట నిద్రిస్తున్న వారిని టార్గెట్గా చేసుకొని వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు ఇంట్లో వస్తువులు దొంగలించడం వీరి దొంగతనం శైలి. ఈ కేసులో నలుగురు నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని ఎస్పీ తెలిపారు. ఓలేటి మహాలక్షాలరావు, గద్దెడ సురేంద్ర, అల్లేటి రాజేష్, వెంద్ర రాఘవేంద్రరావు నిందితులని తెలిపారు.ఈ నలుగురు నిందితులు రాత్రిపూట నిద్రిస్తున్న వారిని టార్గెట్ గా చేసుకొని ఆభరణాల దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ నిందితులు తొమ్మిది కేసుల్లో దొంగతనాలు గుర్తించడం జరిగింది. నిందితులపై గతంలో పలు కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. ఎ1 నిందితుడు పై 37 కేసులు ఉన్నట్లు ఇతడు కాకినాడ జైలు నుండి తప్పించుకున్నట్లు సమాచారం ఉన్నది. ఎ2 నిందితుడు పై 16 కేసులు గుర్తించాము. ఎ3 నిందితుడిపై ఏడు కేసులు గుర్తించడం జరిగింది, ఎ4 నిందితుడిపై కేసులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ ముఠాను పట్టుకోవడంలో విశేషంగా పనిచేసిన సి సి ఎస్ సి ఐ, సిసిఎస్ ఎస్ఐ,సిసిఎస్ స్టాఫ్, సిఏ నాగారం, ఎస్సై అర్వపల్లి సిబ్బందిని ఈ కేసు విషయంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు. రివార్డులు అందజేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ నాగేశ్వరరావు, సి సి ఎస్ ఎస్ఐ హరికృష్ణ, అర్వపల్లి ఎస్సై సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి

పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలగకుండా చూడాలి
ధాన్యం, పత్తి కొనుగోలు చేయగానే రైతులకు వెంటనే పైకం చెల్లించాలి
వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు






ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి , మొక్క జొన్న ,సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్,హమాలి,సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని ,ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిరక్ష ్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్ ,ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం,పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు,అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు .రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వివి అప్పారావు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఎస్ఓ మోహన్ బాబు,డి సి ఓ పి. ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నివేదిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచన

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం జిల్లాలోని ఆర్డీవోలు, తహాసిల్దార్లు, ఏపీఎంలు, సీసీలు, పీ ఏ సి ఎస్ సీఈవో లతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రావచ్చుని అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు కూడ ప్రారంభించడం జరిగినదని రాబోవు రెండు, మూడు వారాలు కీలకం కావున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వేగంగా రోజుకు 5000 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రతిరోజు తాసిల్దార్ లు ఆయా మండలాల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేయాలని, సెంటర్ ఇన్చార్జిలు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి వెంటనే కాంటాలు వేయాలని కాంటాలు వేసిన వెంటనే వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని, మిల్లులలో దిగుమతి అయిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకోవాలని ఈ విధంగా చేయుట వలన మాత్రమే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ కె సీతా రామారావు, డిఆర్డిఓ వివి అప్పారావు , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఎస్ఓ మోహన్ బాబు,డి సి ఓ పి. ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నివేదిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఆర్‌బిఎస్‌కే వైద్య బృందాలు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా, నిర్వహించాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త;

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్ సోమవారం ఆర్.బి.ఎస్.కే వైద్యులు మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహణపై సమీక్షి ంచారు.ఆర్‌బిఎస్‌కే బృందాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నాయని తెలిపారు. బృందాలు ప్రతిరోజు ఉదయం 9 గంటల లోపు తాము కేటాయించిన పాఠశాలలకు హాజరై విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు.పరీక్షలలో గుర్తించబడిన రుగ్మతలపై తక్షణమే సంబంధిత రిఫరల్ సెంటర్లకు విద్యార్థులను పంపించాలని సూచించారు. రక్తహీనత (అనీమియా) మరియు కుపోషణ సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో ఫాలోఅప్ చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోటి రత్నం మేడం, ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్‌బిఎస్‌కే , ఆర్‌బిఎస్‌కే బృందాలు తమ కేటాయించిన విధులను సమర్ధవంతంగా, సంతృప్తికరంగా నిర్వహించాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి పౌష్టికాహార సలహాలు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్‌బిఎస్‌కే వైద్యులు, సిబ్బంది, డాక్టర్ అశ్రిత , డిప్యూటీ డి.ఎం.ఓ సంజీవరెడ్డి మరియు ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ రాధాకృష్ణ కల్యాణోత్సవం

**తుర్కపల్లి ,నవంబర్ 10 (ప్రభాతవా**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని రామ్ శెట్టి పల్లి లో శ్రీ రాధాకృష్ణ కళ్యాణ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. బావానంద రాధాకృష్ణ మఠం 34వ వార్షికోత్స వం సందర్భంగా మహాత్మ అప్పల విశ్వనాథ గురుదేవుల దివ్య ఆశీస్సులతో శ్రీ పాండురంగ ఆశ్రమం వారి పర్యవేక్షణలో ఆదివారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, గురుపూజ, అభిషేకం, పుష్పార్చన కార్యక్రమం, అఖండ హరే నామ నామ సంకీర్తన, సోమవారం ఉదయం స్వామివారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయంలో వేద బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణాలతో శ్రీ రాధాకృష్ణ కళ్యాణోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ ఆశ్రమ వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ ,అప్పల విశాల్ శర్మ ,అప్పల రసరాజు శర్మ, అప్పల గోపాల శర్మ ,రాధాపతి శర్మ, భవానంద



శర్మ , నిర్వాహకులు గట్టు బాలయ్య, గట్టు రాజయ్య, గట్టు వెంకటేశం, ప్రణీత్, ప్రణయ్, కొడారి లక్ష్మి , నరసయ్య, కొడారి రాములు, రాంబాబు, శ్రీశైలం, శ్రీనివాస్, రాజు, సందీప్, పలుగుల భుజంగం ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీలింగ్ ఫ్యాన్ బహుకరణ



**రాజాపేట, నవంబర్ 10, (ప్రభాతవార్త :**

రాజపేట లోని మహిమాన్విత అతి పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం కు జై శ్రీమన్నారాయణ భక్త బృందం సీలింగ్ ఫ్యాన్ బహుకరించి తమ భక్తిని, దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ఆలయ అనువంశిక అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ లు వివరాలు చెప్పారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి సహస్రనామార్చనలు చేశారు.,, ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం బీర్ల భాగ్యలక్ష్మి , రేపాక భాగ్యలక్ష్మి , నాళ్ల పద్మ, పెంట రజిత, రేపాక వైష్ణవి, ఉప్పల స్వప్న తదితరులున్నారు.

## ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు

## నూతన స్తంభం ఏర్పాటు

## " వార్త ప్రభావం "

**కామేపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త):**



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభా న్ని ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది తొల గించారు. నూతన స్తంభాన్ని దాని స్థానం లో వేసి సమస్యను పరిష్కరించారు. ప్ర మాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభా న్ని తొలగించి భయాందోళన పరిస్థితు లను నివారించాలి అనే శీర్షిక వార్త తెలు గు జాతీయ దినపత్రికలో సోమవారం ప్రచురితమైనది. అట్టి శీర్షికకు కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ డి ఇ వి ఆనంద్ కుమార్, ఏ ఈ ఎన్. శ్రీనివాసులు స్పందించారు. ప్రమాదకర స్థితిలో గొల్ల బజారులోని జక్కుల వీరయ్య ఇంటి సమీపంలో ఉన్న కరెంటు స్తంభాన్ని సిబ్బంది సాయంతో తొలగించారు. దాని స్థానంలో నూతన స్తంభాన్ని అమర్చారు. తద్వారా సమస్యను పరిష్కరించారు. దీంతో భయాందోళనకర పరిస్థితులు తొలగిపోవడంతో ఆ కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్య పరిష్కారానికి తోడ్పడిన వార్త తెలుగు జాతీయ దినపత్రికకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## జస్విన్ కుమార్ కు సన్మానం



**వైరా టౌన్ నవంబర్ 10 (ప్రభాత వార్త)**

వైరా శాంతినగర్, ఇందిరనగర్ కాలని 14 వర్డ్ కి చెందిన ఆదూరి ప్రేమ్ కుమార్ కుమారుడు ఆదూరి జస్విన్ కుమార్ కి వికారాబాద్ లోని మహవీర్ మెడికల్ కాలేజీలో ఎం బి బిఎస్ ఫ్రీ సీటు సాధించినందుకు గాను జై భీమ్ వారియర్స్ కమిటీ సభ్యులు సన్మానించారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన జస్విన్ కుమార్ కి ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషమని సభ్యులు తెలియజేశారు. నిరుపేదలకు ఉచితంగా సేవ చేయాలని వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. మమ్మీ అర్జున్, మాజీ వార్డు సభ్యులు మోదుగ లక్ష్మయ్య, పమ్మిదాసు, కుక్కల నాగభూషణం, కరిశ రమేష్, చలపతి, వినోద్ కుమార్, నరసింహారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

**కామేపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త):**

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుటకు ఉపాధ్యాయులు కృషి చేయా లని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల పిలుపునిచ్చారు. సోమవారం పాఠ శాలలో జన విజ్ఞాన వేదిక సహకారంతో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ ను హెచ్ఎం శైల ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు ఉత్సా హం గా విరివిగా పాల్గొనడం, విద్యార్థులను ఆ విధంగా తయారు చేసినందుకు హెచ్ఎం శైల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధు లు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు గా మారవచ్చు

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, (ప్రభాతవార్త :**



ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణ దాతలుగా మారొచ్చని జన చైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పారా సాయి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మహిళ కి చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా ట్రస్టు నిర్వాహకులు పారా సాయి, పిల్లి శివశంకర్లను సంప్రదించగా స్పందించి డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా పార సాయి మాట్లా డుతూ ప్రమాదం లో గాయప డిన వారికి, గర్భిణీ, ఇతర శస్త్ర చికిత్సలు చేసుకునే వారికి రక్తాన్ని అందించడం ద్వారా వారికి ఎంతో ఆరోగ్య పరంగా ఎంతో సేవ అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందు కు ముందుకు రావాలని ఈ సంద ర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు, దగ్గుపాటి రమేష్, నవీన్ కాశీ విశ్వనాథ్, కే సాయి జయంత్ తదితరులు పాల్గొన్నారు

## భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలి



**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 10, (ప్రభాత వార్త :**

హుజూర్నగర్ పట్టణ పరిధిలోని మగ్దూం నగర్ సమీపంలో నిర్మించనున్న వ్యవసాయ కళాశాల నిర్మాణం వల్ల సర్వే నెంబర్ 1041 లో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం సరైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంద హరీష్ గౌడ్ కోరారు. బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల భూ నిర్వాసిత రైతుల కు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించాల ని కోరుతూ హుజూర్ నగర్ ఆర్టీవో శ్రీనివాసులు కి వినతి పత్రం సోమవారం అందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొంద హరీష్ గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల నిర్మించే ప్రాంతంలో నిరుపేద చిన్న, సన్న కారు రైతు లు ఏళ్ల తరబడి కుటుంబ జీవ నం కొరకు సాగు చేసుకుంటూ బ్రతుకు ఈడుస్తున్నారని వారికి ప్రతి ఎకరాకు రూ 30 లక్షలు, రై తు కుటుంబంలో ఒకరికి ప్రభు త్వ ఉద్యోగముతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో బిజెపి రాష్ట్ర నాయ కులు ఉమామహేశ్వర రావు, విజయ్, రంగనాథ్ తదితర నా యకులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకండి

**కామేపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త):**

కామేపల్లి, పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి స్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు. కోత అనంతరం వరి, పత్తి పంట అవశేషాల సమగ్ర వినియోగం, మామిడిలో సాగు పద్ధతులు, మామిడి అభ్యుదయ రైతు అభిప్రాయ స్వీకరకాన్ఫరెన్స్ లో జరుగుతుందని తెలిపారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో రెండవ బహుమతి



**రాజాపేట, నవంబర్ 10, (ప్రభాతవార్త :**

జీ సి ఎన్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ఎస్. ఎస్. ఎన్. ఎం. రఘునాథపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ బహుమతిని గెలుచుకున్నారు. సోమవారం ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ వివరాలు చెప్పారు. బీబీనగర్ మండలం గూడూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో సంగెట్టి నరసయ్య మెమోరియల్ రఘునాథపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె. మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు ఎస్. సుబ్బరాజు, కె శ్రీనివాసాచారి, ఎస్. వెంకటేశ్వర్లు, కె సత్యనారాయణ, డి జయప్రద, ఆర్. సరిత పాల్గొన్నారు. విద్యార్థులను అభినందించారు

## కార్తీక సోమవారం రోజు ఆలయంలో దీపోత్సవం

**రాజాపేట, నవంబర్ 10, (ప్రభాతవార్త :**



కార్తీక మాసం సోమవారం సందర్భంగా రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు దీపోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని పలు దేవత మూర్తుల ముందు వివిధ ఆకృతులలో దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ముఖ్యంగా శివలింగాకారంలో దీపాలు వెలిగించి శ్రీ స్వామివారి కీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పులిచింతల ప్రాజెక్టులో గల్లంతయిన యువకుడి మృతదేహం లభ్యం

**..హుజూర్ నగర్ రూరల్, నవంబర్10,(ప్రభాతవా**

హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన షేక్ ముజాహిద్దీన్ (24)చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం గల్లంతయ్యాడు. ఫైర్ సిబ్బంది ఎంతగా గాలించిన మృతదేహం ఆచూకీ లభించలేదు. సోమవారం తిరిగి గాలింపు చేపట్టగా మృతదేహాన్ని జాలరులు మాదిపాడు సమీపంలోని కృష్ణా నదిలో గుర్తించారు. గురజాల జిల్లా



అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని సత్తెన పల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు.